

16వ పేజీలో...

## ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు సన్నద్ధం కావాలి

అధికారులతో సమీక్షించిన కలెక్టర్


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# ప్రభాత వార్త

శనివారం 21, సెప్టెంబర్ 2024 | 16 పేజీలు




# సింగరేణి కార్మికులకు.. తీపి కబురు

## దసరా కానుకగా 33 శాతం లాభాల బోనస్ ప్రకటన

- ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- 2023-24 ఆర్థిక సంవత్సరంలో మొత్తం నికర లాభాలు రూ.4701 కోట్లు
- ఇందులో రూ.2412 కోట్లలో 33 శాతంగా రూ.796 కోట్ల బోనస్
- ఒక్కో కార్మికుడికి సగటున రూ.1.90 లక్షలు
- గత ఏడాది కన్నా రూ.20 వేలు అదనంగా చెల్లింపు
- సింగరేణి చరిత్రలో అత్యధిక బోనస్
- తొలిసారిగా కాంట్రాక్టు కార్మికులకు బోనస్ చెల్లింపునకు నిర్ణయం
- హర్షం వ్యక్తం చేస్తున్న సింగరేణీయులు

**కొత్తగూడెం, సెప్టెంబర్ 20 - ప్రభాతవార్త :** దసరా పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కార్మికులకు తీపి కబురు తెలిపింది. గత ఆర్థిక సంవత్సరంలో 2023-24 సంవత్సరంలో సింగరేణి సాధించిన రూ.4701 కోట్ల లాభాల్లో సంస్థ వ్యాపార విస్తరణ ప్రణాళికల కోసం రూ.2289 కోట్లు కేటాయించగా, మిగిలిన రూ.2412 కోట్లలో 33 శాతం లాభాల వాటా బోనస్‌గా కార్మికులకు చెల్లించనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. శుక్రవారం రాష్ట్ర మంత్రి మండలి సభ్యులతో కలిసి సచివాలయంలో లాభాల బోనస్‌ను ప్రకటించారు. 33 వాతం వాటా కింద రూ.796 కోట్లను కార్మికులకు లాభాల వాటాగా చెల్లిస్తుండగా ఒక్కొక్క కార్మికుడు సగటున రూ.1,90,000 వరకు అందుకోనున్నారు.

2 లో..








# ఆగని అక్రమ.. ఇసుక దందా

- రాయపట్నం రేవు నుండి బుచ్చిరెడ్డిపాలెం రేవుకు మారిన అడ్డా
- ఇచ్చింది 20 కూపన్లు తోలింది 100 ట్రక్కులు
- రాత్రిళ్ళు యదా మామూలుగానే అక్రమం
- అక్రమార్కులకు అండగా నిలుస్తున్న బాస్
- మధిరలో చర్చనియాంశంగా మారిన అక్రమ ఇసుక రవాణా

2 లో..

**మధిర, ప్రభాతవార్త :**
అక్రమ ఇసుక రవాణాకు కేంద్రంగా మధిర వైరా ఏరు మారింది. నిత్యం వందలాది ట్రిప్పులు ఇసుక రవాణా జరుగుతున్నా ప్రభుత్వ ఆదాయానికి మాత్రం గండిపడుతుంది. రేవు మారిన అక్రమ రవాణా మాత్రం కొనసాగుతుండడంతో ప్రస్తుతం మధిర పట్టణంలో ఇసుక రవాణాపైసర్వత్రా చర్చ కొనసాగుతుంది. ప్రభుత్వ అభివృద్ధి పథకాలతో పాటు ప్రైవేటు నిర్మాణాలు ఇత అవసరాలకు గాను ఇసుకను తరలించుకునేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన విధివిధానాలను నిర్దేశించి అమలు చేసేందుకు కమిటీలను వేసింది. ఈ కమిటీల పర్యవేక్షణలో ఇసుక లభ్యతను అనుసరించి రీచ్‌లను ఏర్పాటు చేయాల్సిన బాధ్యత మైనింగ్ శాఖ పరిశీలనలో కొనసాగాల్సి ఉంది. ఈ క్రమంలో మధిన మండల పరిధిలో

బుచ్చిరెడ్డిపాలెం రీచ్‌ను ఏర్పాటు చేసి తదనుగుణంగా నిర్ణీత పనులకు నిర్మాణాలకు దృవీకరించబడిన అధికారి ద్వారా ఇచ్చిన అనుమతి పత్రాలతో రెవిన్యూ శాఖ ద్వారా కూపన్లు జారీ చేయడం జరుగుతుంది. దీని ద్వారా ప్రభుత్వానికి గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రత్యక్షంగా పరోక్షంగా నిధులను సమకూర్చడంతోపాటు పారదర్శకమైన విధానాలతో ఇసుకను అమ్మేందుకు ప్రభుత్వం జిల్లా కలెక్టర్

# అక్రమంగా నిర్మిస్తాం... ఆపేదెవరు..?

- -నోటీసులిస్తే భయపడేది లేదు..!
- -గ్రౌండ్ ఫ్లోర్లకే అనుతులు... ఆపై మాయిష్టం
- -నాలాలను కబ్జాచేసికడుతున్నా.. చూస్తూ ఉండాల్సిందేనా..!
- -అధికారులకు సవాల్ విసురుతున్న పలువురు బడాబాబులు



8వ పేజీలో...

# బీఎస్ఎఫ్ జవాన్‌లకు తప్పిన ముప్పు

16వ పేజీలో...

# సింగరేణి కార్మికులకు తీపికబురు

(మొదటి పేజీ తరువాయి..)

**– గతం కన్నా రూ.85 కోట్లు అధికం**

2022–23 ఆర్థిక సంవత్సరంలో లాభాల వాటా కింద ప్రకటించిన 32 శాతంతో రూ.711 కోట్లను కార్మికులకు పంపిణీ చేయగా ఇప్పుడు 33 శాతంతో రూ.796 కోట్లు పంపిణీ చేస్తున్నారు. ఇది అప్పటి కన్నా రూ.85 కోట్లు అధికం. అప్పుడు కార్మికులు సగటున రూ.1.70 లక్షలు లాభాల బోనస్‌గా అందుకోగా ఇప్పుడు సగటున రూ.1.90 లక్షలు అందుకోబోతున్నారు. గత ఆర్థిక సంవత్సరం సంస్థలో అత్యధికంగా 700 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరపడంతో ఎప్పుడూ లేనంతగా రూ.4701 కోట్ల నికర లాభాలను కంపెనీ ఆర్జించింది. ఈ ఏడాది సింగరేణి చరిత్రలోనే అత్యధికంగా 33 శాతం లాభాల వాటా బోనస్‌గా ప్రకటించడం వల్ల మస్టర్లు అధికంగా ఉన్న కార్మికులు 2.5 లక్షలకు పైగా బోనస్ అందుకునే అవకాశం ఉంది. అయితే సగటున మాత్రం రూ.1.90 లక్షలు కార్మికులు అందుకోనున్నారు.

**– తొలిసారిగా పొరుగు సేవల సిబ్బందికి కూడా బోనస్**

సింగరేణి కాలరీస్ చరిత్రలో తొలిసారిగా ఈ ఏడాది పొరుగు సేవల కింద పనిచేస్తున్న కాంట్రాక్టు, ఒప్పంద కార్మికులకు కూడా లాభాల బోనస్‌ను చెల్లించాలని నిర్ణయించినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. కంపెనీలో 25 వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారు. వీరిలో గత ఆర్థిక సంవత్సరంలో నిర్ణీత మస్టర్లు పూర్తి చేసిన వారికి నిబంధనల ప్రకారం బోనస్‌ను చెల్లించనున్నారు. సగటున రూ.5 వేల వరకు లాభాల బోనస్‌ను కాంట్రాక్టు కార్మికులు పొందే అవకాశం ఉంది.

**– బహుముఖ వ్యాపార విస్తరణ**

ఈ ఏడాది వచ్చిన రూ.4701 కోట్ల లాభాల్లో రూ.2289 కోట్లను కంపెనీ విస్తరణ, అభివృద్ధి పనుల కోసం కేటాయిస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. కంపెనీ ఆర్థిక సుస్థిర, భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వ మార్గ నిర్దేశంలో బహుముఖ వ్యాపార విస్తరణ చర్యలు చేపడుతున్నట్లు ప్రకటించారు. ఇందులో భాగంగా విద్యుత్‌ను వెయ్యి మెగావాట్లకు పెంచాలని, రామగుండంలో 500 మెగావాట్ల పంప్‌డ్ స్టోరేజీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం 1200 మెగావాట్ల సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో మరో 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన సూపర్ క్రిటికల్ థర్మల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని రామగుండంలో తెలంగాణ జెన్కో భాగస్వామ్యంలో 800 మెగావాట్ల ప్లాంట్‌ను ఒడిశాలో 2400 మెగావాట్ల సామర్థ్యం కలిగిన సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్ ఏరానపటు చేయాలని నిర్ణయించామని, దీనికి సంబంధించి ప్రణాళికలను రూపొందించి ముందుకెళ్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, ఎమ్మెల్యేలు, సీఎండీ బలరాం, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## వరద బాధితులకు సహాయం అందించడం అభినందనీయం

**ఖమ్మం రూరల్ ఎస్‌హెచ్‌ఓ ఎం రాజు**

**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** వరద బాధితులకు సహాయం అందించడం అభినందనీయమని రూరల్ ఎస్‌హెచ్‌ఎం ఎం.రాజు అన్నారు. కల్లూరు పట్టణానికి చెందిన లంకా అప్పలనాయుడు సత్యావతి దంపతులు తమ కుమారుడు అన్వేష్ పుట్టిన రోజు సందర్భంగా ఖమ్మం రూరల్ మండలం జలగం నగర్‌లో వరద బాధితులకు నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై బాధితులకు అందజేసి రాజు మాట్లాడారు. ప్రకృతి విలయం సృష్టించడంతో అనేక మంది నిరాశ్రయులయ్యారని సర్వం కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మానవతా దృక్పదంతో అప్పలనాయుడి, కుటుంబం ఆదుకునేందుకు ముందుకు రావడం అభినందనీయమని, భవిష్యత్‌లో మరిన్ని సేవాల కార్యక్రమాలు చేపట్టాలని రాజు కోరారు. నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందించిన అప్పలనాయుడు మాట్లాడుతూ ఇబ్బందుల్లో ఉన్నప్పుడు తన వంతు కర్తవ్యంగా సహాయం చేయాలని నిత్యావసర వస్తువులను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుల పరిశ పుల్లయ్య, సముద్రాల పుల్లారావు, మిట్టకోలు లక్ష్మీనారాయణ, జర్నలిస్టులు ఏనుగు వెంకటేశ్వరరావు, అశోక్, గంటల ప్రేమ్‌చంద్ పాల్గొన్నారు.

# ఆగని అక్రమ ఇసుక దందా

(మొదటి పేజీ తరువాయి..)



నేతృత్వంలో చర్యలు చేపట్టింది. ఇదంతా సమీక్షలు నివేదికల వరకే పరిమితం అన్న దిశగా మధిర మండలంలో, పట్టణ పరిధిలో ప్రవహిస్తున్న వైరా ఏరు నుండి నిరంతరం వందల క్యూబిక్ మీటర్ల ఇసుక తరలింపుకు గురవుతున్నా, దీనిని పట్టించుకునే నాధుడే లేకపోవడంతో పర్యవేక్షించాల్సిన అధికారులు కాసులకు కక్కుర్తి పడి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. మధిర పట్టణం శివారు రాయపల్లం గ్రామ పరిధిలోని వైరా ఏరు నుండి కొనసాగుతున్న అక్రమ రవాణా రాత్రి అనక పగలనక ఖాకీల కళ్లముందే సీసీ కెమెరాల పర్యవేక్షణలోనే కొనసాగుతున్నా కనీసం స్పందనే లేకపోవడం పర్యవేక్షణ అధికరుల బాధ్యతారాహిత్యం మాటున దాగి ఉన్న రహస్య ఒప్పందాలేంటో సామాన్యులు కూడా చర్చించుకోవడం గమనార్హం అయితే గడిచిన రెండు రోజులుగా ఈ వ్యవహారం పై విమర్శలు రావడంతో స్పందించిన రెవెన్యూశాఖ చర్యలకు ఉపక్రమించడంతో అక్రమార్కులు అడ్డాను మార్చారు. మండల పరిధిలోని బుచ్చిరెడ్డిపాలెం రేవులో ఈ తంతంగాన్ని విస్తృతం చేసి తమ ఆగడాలను అక్రమ దందాను కొత్త కోణంలో పదును పెట్టారు. ఈ రేవుకు అధికారికంగా అనుమతి ఉండడంతో ఒక్క కూపన్‌తో ఓపికున్నన్ని ట్రిప్పులు ఇసుకను తోలుకపోవడం ఒక ఎత్తు కాగా, రాత్రివేళలో అక్రమ మార్గంగా జరిగే దందా యధాతథంగా కొనసాగుతూ ఉండడం కొసమెరుపు. రెవెన్యూ శాఖ ద్వారా ఇచ్చిన కూపన్లు 20 కాగా ఒక్కరోజులోనే 110 ట్రిప్పులు ఇసుకను ఏటి నుండి తరలించుకుపోయారంటే అధికారులు ఏ విధంగా విధులు నిర్వహిస్తున్నారు అనేది వెల్లడవుతుంది. కాగా రాయపట్నం రేవు మధిర పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండగా, బుచ్చిరెడ్డిపాలెం రేవు మధిర రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండటం గుర్తించాల్సిన అంశం. ప్రస్తుతం రేవులను మార్చి తమ అక్రమ రవాణాను కొనసాగిస్తున్న ఇసుక మాఫియాకు అండగా నిలిచిన బాస్ పర్యవేక్షణలో ఇదంతా కొనసాగుతుందని కొంతమంది ఇసుక తరలింపుదారులు బహిరంగంగానే చెపుతుండడం ఇక్కడ ఓ ట్విస్ట్. రెవెన్యూ శాఖ అధికారులు పంచాయతీరాజ్ శాఖ అధికారులు సిబ్బంది పోలీస్ శాఖ అధికారులు సిబ్బందిలతో పాటు మైనింగ్ శాఖ ప్రత్యక్ష పర్యవేక్షణ చేపట్టాల్సిన ఈ అంశంపై కళ్లుండి చూడలేని దిశలో అక్రమార్గానికి అండగా నిలబడి అన్నీ తానై చూస్తున్న బాస్ ఎవరు అనేది జిల్లా కలెక్టర్ తేల్చాల్సి ఉంది. డిప్యూటీ సీఎం నియోజకవర్గంలో కొనసాగుతున్న అధికారుల నిర్లక్ష్యపు విధానాలపై ప్రజల్లో విభిన్నమైన విమర్శలు వెల్లువెత్తుతుండడం కొసమెరుపు.

## బలుసుపాటి కుటుంబానికి తుమ్మల పరామర్శ

**– ముత్తయ్య చిత్రపటానికి యుగంధర్ నివాళి**

**రఘునాథపాలెం సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :**



రఘునాథపాలెం మండలం కోయచెలక గ్రామంలో శుక్రవారం దివంగత బలుసుపాటి ముత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే ముత్తయ్య తనయుడు బలుసుపాటి నాగేశ్వరరావు, సుజాత (మాజీ ఎంపీటీసీ) దంపతులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ హాజరై కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెరుకూరి పూర్ణచంద్రరావు, దుంపటి నరేష్, మారం కరుణాకర్‌రెడ్డి, మాదంశెట్టి హనుమంతరావు, భూక్యా లాలూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 30న పిడిఎస్‌యు 50వసంతాల స్వర్ణోత్సవ సభను జయప్రదం చేయండి

**ఖమ్మం విద్యావిభాగం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:**




ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాలను బలోపేతం చేయడం ద్వారానే విద్యారంగ సమస్యలు పరిష్కారం అవుతాయని మాజీ పిడిఎస్‌యు ఖమ్మంజిల్లా ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్ అన్నారు. ఖమ్మం నగరంలో కాకతీయ యూనివర్సిటీ పిజి సబ్ క్యాంపస్‌లో ఈరోజు పిడిఎస్‌యు 50వసంతాల స్వర్ణోత్సవ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోట్లాది మందిలో చలనాన్ని అందించి పోరుబాటలో నడిపించిన సంస్థ పిడిఎస్‌యు అన్నారు. ఉస్మానియా గడ్డమీద జార్జిరెడ్డి రక్తంతో తడిసిన బిగి పిడికిలే పతాకం జెసిఎస్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కోలాశంకర్,చాంద్ పాషా, స్నేహలత, రంగవల్లి రమణయ్య,సాంబయ్య తదితరుల త్యాగం చరిత్రలో విద్యార్థి ఉద్యమాన్ని ఉదంతం చేసిన పిడిఎస్‌యు కోట్లాది విద్యార్థులకు మార్గదర్శి అయిందన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని ఉద్యమాలు కొనసాగిస్తున్న విద్యార్థి సంఘం పిడిఎస్‌యు అని అన్నారు. ఈ నెల 30న జరిగే సభకు పెద్ద ఎత్తున విద్యార్థులు మేధావులు, ప్రజాస్వామిక వాదులు అందరూ కూడా పాల్గొని పెద్ద ఎత్తున విజయవంతం చేయాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు సతీష్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, జిల్లా నాయకులు శశి తదితరులు పాల్గొన్నారు.

## – నా ఖమ్మం కోసం నేను పిలుపునకు స్పందన

**– కలెక్టర్‌కు వరద బాధితుల విరాళం**

**రఘునాథపాలెం సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :**



జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం వరద బాధితులకు సహాయార్థం సేకరించిన రు.92వేల విరాళాన్ని చెక్కు రూపంలో శుక్రవారం అందచేశారు. నా ఖమ్మం కోసం నేను పిలుపుకు స్పందించిన వి. వెంకటాయపాలెం గ్రామం తరపున కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ వద్దకు మహిళా బృందం కలిసి అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మున్నేరు వరద బాధితులకు తమ వంతుగా గ్రామస్తులు సహాయంగా అందించడం హర్షణీయం అని అభినందిస్తూ ప్రతి ఒక్కరూ సేవాభావం అలవర్చుకొని ఇలాంటి మంచి కార్యక్రమాలకు ముస్ముందుకూడా నిర్వహించాలని సూచించారు.

# ఒకే రోజు రెండు చోట్ల చోరీకి పాల్పడ్డ చైన్ స్నాకర్లు

## - దంపతులకు గాయాలు

*పెనుబల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త*

ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న దంపతులపై గుర్తు తెలియని వ్యక్తులు దాడిచేసి బంగారు గొలుసు అపహరించిన ఘటన శుక్రవారం పెనుబల్లి మండలంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.. కల్లూరు మండలం నారాయణపురం గ్రామానికి చెందిన బాధిత దంపతులు కాకిరెడ్డి ఈశ్వర్‌రెడ్డి, పద్మాలక్ష్మిలు మధిర మండలం, సిరిపురంలో తమ కుమార్తెను కలిసి శుక్రవారం ద్విచక్ర వాహనంపై వియం.



బంజర్ వస్తుండగా కృష్ణా జిల్లా తిరువూరు నుండి తమ వాహనం వెనుకాల పల్సర్ బైక్‌పై ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ పెనుబల్లి మండలం కుప్పెనకుంట్ల దాటిన తరువాత దంపతులపై దాడి చేశారని అప్పటికే ఒక బంగారు గొలుసు మెడ నుండి లాక్కున్నారని, దంపతులు వాహనంపై నుండి క్రింద పడటంతో దొంగలు మళ్ళీ హెల్మెట్‌తో దాడి చేస్తుండగా చుట్టుపక్కల వారు గట్టిగా కేకలు వేయడంతో దొంగలు పరారయ్యారని బాధితులు వాపోయారు. గాయపడ్డ దంపతులను పెనుబల్లి ఏరియా ఆసుపత్రికి స్థానికులు తరలించారు. అలాగే కొదిద సమయంలోనే కారాయిగూడెం గ్రామానికి చెందిన మోదుగు కుమారి అనే మహిళ మెడలో గొలుసును అపహరించారు. ఒకే రోజు రెండు చోట చైన్‌స్నాచర్లు చోరికి పాల్పడటంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. పోలీస్‌లు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.

# మృతదేహానికి ఎన్నికష్టాలో



## రహదారి లేక పంచాయితీ ట్రాక్టర్‌లో అడవి మార్గాన మృతదేహాన్ని తీసుకెళ్ళిన వైనం దిక్కుతోచని పరిస్థితిలో భార్య గ్రామపంచాయితీ బల్లపై గంటల తరబడి మృతదేహం

*ఆళ్ళపల్లి సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:*

మృతదేహానికి ఎన్ని కష్టాలు వచ్చిపడ్డాయో ఈ సంఘటన మండలపరిదిలోని అడివిరామారం గ్రామ పంచాయితీలో శుక్రవారం చోటుచేసుకుంది కుటుంబ సభ్యుల గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గత మూడురోజులుగా మడకం ఉంగయ్య 52 జ్వరంతో బాదపడుతూ ఉండటంతో మరుగైనవైద్యం కోసం మర్కోడు నుండి 108 వాహనంలో కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ ఇంకా మెరుగైన వైద్యంకోసం వరంగల్ ఎంజీయం తీసుక వెళ్ళమనడంతో అక్కడనుండి ప్రవేటు వాహనంలో ఎంజీఎం వెళ్ళకుండా తిరిగి ఇంటి బాట పట్టడంతో మర్గమద్యలో ఉంగయ్య మృతిచెందడంతో మర్కోడు గ్రామం నుండి అడివిరామారం

వెళ్ళడానికి 15 కి మీ రోడ్డు మర్గాం లేకపోవడంతో ప్రవేటు వహనంలో మృతదేహన్ని తీసుకు వచ్చి మర్కోడు గ్రామంలోనే వదలి వేసివెళ్ళడంతో స్థానిక గ్రామ ప్రజల సయాంతో గ్రామ పంచాయితీ ట్రాక్టర్లో తరలించారు. మానవ సమాజంలో ఈ కంప్యూటర్ టెక్నాలీజి స్పీడుగా ఇంత అభివృద్ధి చెందుతున్న ఎవరికి పట్టనంతవిదంగా ఎవరు ఏమైతే మాకేంటి అనేవిదంగా ప్రభుత్వాలు పాలకులు పట్టాణప్రాంతాలనే అభివృద్ధి పరంగా తీసుకు పోతున్నారే తప్ప కనీసం మానవ ఉనికి అంటే ఆదివాసిలు ఉండే గ్రామాలకు కనీసం ఆరోగ్య సమస్యలపై రాకపోకలకు రహదారులు







ఎర్పాటు చేయకపోడం ఈ ఇలాంటి ఆదివాసులు చనిపోతేమృతదేహాని తీసుక వెళ్ళడానికి రహదార్లు లేకపోవడం నరకయాతనకు గురౌతున్నారు. కొన్ని గ్రామాలైతే బ్రిజ్జీలు లేక ఆదివాసిల గిరిజనులు ప్రమాదవశాస్తు ఎదన్న అయి చనిపోతే మృతదేహన్ని వాగులు దాటించాలంటే బ్రిజ్జీలు లేక వాహనాలు వెళ్ళక ఆ మృతదేహన్ని జోలికట్టి వాగుల మీదుగా దాటించిన సంఘటనలు ఎన్నో అని చెప్పవచ్చు ప్రభుత్వాలు పాలకులు మాత్రం రాష్ట్రానికి పల్లె గ్రామాలు పట్టుకొమ్మలని వితవు పలుకుతుంటారు నిజంగా ఆ పల్లె గ్రామాలలో నివసించే ఈ ఆదివాసుల పరిస్థితులెంటి స్థితిగతులేంటి వారు ప్రభుత్వాలనుండి మా జీవనాదారం కోసం మాకు ఏమి ఇవ్వకండి అడివిలో ఉండి అడివిని నమ్ముకోని బ్రతికే వాల్లం కనీసం ఆరోగ్యపరిస్థితులు బాగలేనప్పడు మేము వైద్యశాలకు వెళ్ళడానికైన రహదారులు రోడ్లు వేయండి ఎప్పడు అభివృద్ధి ఉన్నచోటనే అబివృద్ధి చేయకండి మేము మానవులమే అడివిలో తిరిగే అడివి జంతువులం కాదని మా భాదలు పరిస్థితులను మా ఆవేదనను మడకం ఉంగయ్య మృతదెహన్ని తరిలించడాని అడివిరామారం రహదారిలేక వాగులు వంకలు దాటుకుంటు అడివి మర్గాన తీసుకు వెళ్ళామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైన ప్రభుత్వపాలకులు అధికారులు ఏజేన్సీ గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఎక్కడైతే అదివాసి ప్రజలకు నివసించేగ్రామాలకు రహదార్లు రోడ్లు బ్రిజ్జీలు లేని చోట్ల వెంటనే పరిశీలించి రోడ్లు మంజూరు చేయాలని వారి మనోవేదన వ్యక్తం చేశారు.

# ఫామాయిల్ తోటలకు ప్రమాదకరమైన తెగుళ్లు

## పరిశీలనకు వచ్చి నిపుణుల బృందం

*సత్తుపల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:*

రైతులు సాగు చేస్తున్న ఫామాయిల్ తోటలకు ప్రమాదబరితమైన తెగుళ్ల సోకడంతో ఆ పంట సాగు చేస్తున్న రైతాంగం తీవ్ర ఆందోళన చెందుతుంది. వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టి ఎంతో ఆశతో సాగు చేస్తున్న దాదాపు ఐదేళ్ల ఫామాయిల్ మొక్కలకు ఈ ప్రమాద బరితమైనటువంటి తెగులు సోకడంతో సంబంధితశాఖ రైతులకు సకాలంలో సహాయక చర్యలు అందించకపోవడంతో రైతుల నుండి తీవ్ర ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. సత్లుపల్లి మండలంలోని పలు గ్రామాల్లో రైతాంగం ఫామాయిల్ పంట సాగుపై మక్కువతో

విస్తారంగా పంటలు సాగు చేస్తున్నారు. ఇటీవల కాలంలో తక్కువ వయస్సు ఉన్నటువంటి ఈ ఫామాయిల్ మొక్కలకు కాండం తడి తెగులు అనే తెగులు సోకడంతో ఈ



ఫామాయిల్ తోటలకు ఇది ప్రమాద బరితమైనదిగా నిపుణుల కమిటీ పేర్కొంటుంది. ఈ ప్రమాదబరితమైనటువంటి తెగులు ఇంకా తోటలకు విస్తరించి రైతులను ఇబ్బంది పెట్టకముందే నివారణ చర్యలు చేపట్టేందుకు గాను రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సత్తుపల్లి మండలంలో శుక్రవారం నిపుణుల బృంధం పర్యటించింది. మండలంలో ముందుగా నారాయణపురం గ్రామంలో శీలం శ్రీనివాసరెడ్డి, మోరంపూడి స్వర్ణలత ఫామాయిల్ తోటలలో నిపుణుల బృంధం తెలంగాణ రాష్ట్ర హార్టీ లక్చర్ కన్సల్టెంటివ్ డాక్టర్ బిఎన్‌రావు, టెక్నికల్ కన్సల్టెంట్ జశేఖర్‌రెడ్డి, ఖమ్మం జిల్లా హార్టికల్చర్ అండ్ సిరి కల్చర్ మధుసుధన్‌రావు, హైదరాబాదు ఆయిల్ ఫెడ్ జనరల్ మేనేజర్ సుధాకర్‌రెడ్డి, ఖమ్మం జిల్లా ఆయిల్ ఫెడ్ మేనేజర్ ఆకుల బాలకృష్ణ, ఫీల్డ్ ఆఫీసర్ కృష్ణారావు బృంధం పై ఇద్దరి రైతుల తోటలను పరిశీలించడం జరిగింది. అనంతరం తోటల్లో చెట్టుకు కింద భాగంలో కాండం కుళ్ల తెగుళ్ల కింద భాగంలో ఏర్పడ్డాన్ని గమనించామని, ఈ తెగుళ్ల రావడానికి ముఖ్య కారణం రైతులు పచ్చి ఎరువు వాడటం వల్ల ఈ తెగుళ్ల లేత ఆకునుండి చెట్టు మొగిలిలోకి వస్తాయని వారు అన్నారు. ఈ వ్యాధి సోకిన చెట్లను పూర్తిగా తోట నుండి తీసేసి పూర్తిగా కాల్చివేయాలని, తెగులు ప్రారంభ దశలో ఉంటే యాజమాన్య పద్దతుల ద్వారా రక్షించుకోవచ్చని నిపుణుల బృంధం సూచిస్తున్నారు.స్టెప్టోమైసిన్ (10 గ్రా. లీటరు నీటిలో ) కలిపి లేదా గ్లోవిట్ (10.మి.లీటర్ల మందును 90 మి. లీటర్ల నీటిలో కలిపి కాండం ద్వారా చెట్టుకు ఎక్కించడంగానీ, గ్లోఇట్ 80 మి. లీటర్లు మందును 40 లీటర్ల నీటిలో కలిపి మొక్క పొదిలో పోసిగానీ ఈ తెగులుని నివారించవచ్చని ఆయిల్ ఫామ్ కన్సల్టెంట్ డా. బిఎన్‌రావు ప్రభాతవార్తకు చెప్పారు.

# నేరాలు-దారుణాలు

## చందర్‌రావును పరామర్శించిన ఎమ్మెల్యే



*కల్లూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్‌రావుని శుక్రవారం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్‌లు కలుసుకుని వారి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, కల్లూరు పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు భాగం ప్రభాకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌పి కార్యాలయం ముందు రైతుల ధర్నా



*కల్లూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త*

ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం ఎప్పుడు బాగుపడలేదని మాజీ జట్పిటిసి కట్టా అజయ్‌బాబు అన్నారు. శుక్రవారం ఎన్ఎస్‌పి కార్యాలయం ముందు రైతుల ధర్నాలో బీఆర్ఎస్ నాయకులతో కలసి ఆయన పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారని మురవడం తప్ప ఉయోయోగం లేదన్నారు. రుణమాఫీ ఏది, కళ్యాణలక్ష్మి పథకంలో 10 గ్రాముల బంగారం ఏది, గృహలక్ష్మి ఎటు పోయిందని ప్రశ్నించారు. 20 రోజులైనా మంత్రులు, అధికారులు సాగర్ కాలువ మరమ్మత్తులు పట్టించుకోలేదన్నారు. పరిపాలన అవగాహన లేని నాయకులతో, మంత్రులతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పక్క రాష్ట్ర పరిపాలన చూసి నేర్చుకోవాలని బీఆర్ఎస్ నాయకులు అవహేళన చేశారు. త్వరగా సాగర్ కాలువ పనులు పూర్తి చేసి రైతుల పంట పొలాలకు నీళ్ళ అందించాలని డిమాండ్ చేశారు. ఎన్ఎస్‌పి అధికారుల నిర్లక్ష్యం వల్లే ఆ గండి పూడ్చే కాలం 20 రోజులు పట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెపు రామారావు, యజ్ఞనారాయణపురం మాజీ సర్పంచ్ రావి సూర్యనారాయణ, వివిధ గ్రామపంచాయితీ సర్పంచ్‌లు, బీఆర్ఎస్ మండల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లిలో దివ్యాంగుల బస్సు పాస్ మేళా

*కామేపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:*



కామేపల్లి సెర్ప్ కార్యాలయం ప్రాంగణంలో శుక్రవారం దివ్యాంగులకు ఖమ్మం ఆర్టీసీ అధికారులు బస్ పాస్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన దివ్యాంగులకు ఆర్టీసీ అధికారులు బస్సు పాస్ లను జారీ చేసి పత్రాలను వారికి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, సెర్ప్ కార్యాలయం అకౌంటెంట్ కౌసల్య, దివ్యాంగులు పెరుగు సైదులు, మోసం ఐలయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## గృహజ్యోతి పథకంను సద్వినియోగం చేసుకోవాలి

*కామేపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :*

నూతన గృహం కు విద్యుత్ మీటర్ మీ సేవ ద్వారా కాకుండా 500ల వాట్స్ వినియోగించే వారు రూ.938లు విద్యుత్ శాఖ వారికి నేరుగా చెల్లించి కొత్త మీటరును పొందవచ్చునని ట్రాన్స్‌కో అధికారులు శుక్రవవారం తెలిపారు. ఇంటి పన్ను చెల్లించిన రశీదు ఉండాలని, బెడ్ రూమ్, కిచెన్ హాల్ ఉండాలని గ్రామ పంచాయితీ సెక్రటరీ నిర్ధారణ లెటర్, ఆధార్ కార్డు, తెల్లరేషన్ కార్డు ఉండాలని, గృహ జ్యోతి కోసం ఈ అవకాశంను వినియోగించుకొని “0” బిల్లు (గృహజ్యోతి) పొందాలని కోరారు. పూర్తి వివరాల కొరకు...కామేపల్లి విద్యుత్ శాఖకు చెందిన ఏఈ 9440814148, లైన్‌మెన్ 8333994542, అసిస్టెంట్ లైన్‌మెన్ 8106360143ను సంప్రదించాలని వారు కోరారు.




## జిల్లా కలెక్టర్‌ను కలిసిన మహమూద్‌ఖాన్

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్‌ని కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమూద్‌ఖాన్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహమూద్‌ఖాన్ మాట్లాడుతూ .. గతంలో కేటాయించిన కుట్టుమిషన్‌లను అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఇప్పటికే పంపిణీ చేయడం జరిగిందని, మన జిల్లాలో ఆలస్యం అయిందని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ అర్హులను గుర్తించి అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షుడు కరీంపాషా, ఎం.డీ.అక్బర్, చుంచుపల్లి మండల మైనార్టీ అధ్యక్షుడు గోరే బాబు, భద్రాచలం పట్టణ మైనార్టీ అధ్యక్షుడు షేక్ అలీమ్, బూర్గంపహాడ్ మండల యూత్ నాయకులు అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత గంజాయి పట్టివేత

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



ఖమ్మం డీసీ జనార్దన్‌రెడ్డి, ఏసీ గణేష్ ఆదేశాల మేరకు కూనవరం రోడ్డులోని ఆర్టీఏ చెక్‌పోస్టు వద్ద ఖమ్మం ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం వాహన తనిఖీలలో ఒరిస్సా నుంచి రాజస్థాన్‌కు కారులో ముఖేష్ మిర్ధ, గుజ్జర్ శ్రీరామ అను వ్యక్తులు 45.170 కేజీల ఎండు గంజాయిని తరలిస్తుండగా పట్టుకోవడం జరిగింది. వీరి వద్ద నుంచి రెండు సెల్‌ఫోన్‌లు, కారును స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.11.30లక్షలు ఉంటుందని అంచనా వేశారు. తనిఖీలలో ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ సీ.హెచ్.శ్రీనివాస్, సిబ్బంది, హెడ్‌కానిస్టేబుల్ బాలు, కానిస్టేబుల్స్ సుధీర్, హరీష్, హనుమంతరావు, వెంకట్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే డా.తెల్లంకు ఆటో కార్మికులు వినతి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:



భద్రాచలం పాత మార్కెట్ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ రవీంద్ర, వారి సభ్యులు ఆధ్వర్యంలో శుక్రవారం జేపీసీ సభ్యులు పాత మార్కెట్ ఆటోలు గ్రౌండ్ లోపల పెట్టకుండా ఇబ్బంది పెడుతున్నారని శుక్రవారం స్థానిక శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావుకు నిఖిత హస్పిటల్ వద్ద మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డా.తెల్లం సమస్య గురించి ఆర్డీవో‌తో మాట్లాడారు. ఆర్డీవో ఊర్లో లేకపోవడం వల్ల ఈ సమస్యని రెండు రోజుల్లో పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో రాయల వేణు, కొత్త మార్కెట్ అడ్డా ప్రెసిడెంట్ పాషా, రామాలయం అడ్డా ప్రెసిడెంట్ మహేష్, కాకాని సురేష్, ఐటీడీఏ అడ్డా ప్రెసిడెంట్ కోటేశ్వరరావులు ఉన్నారు.

## క్రీడలు శరీర ధారుడ్యానికి దిక్సూచి

### -ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:



భద్రాచలం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మండల స్థాయి పాఠశాల క్రీడలను స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్రీడలు విద్యార్థుల మనో వికాసానికి, శరీర ధారుఢ్యానికే కాకుండా జిల్లా, రాష్ట్ర, దేశ ఆరోగ్య దిక్సూచిని తెలుపుతాయన్నారు. అలాగే విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో మంచి నైపుణ్యం సాధించి దేశ భవిష్యత్తుకు తోడ్పాటు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన గౌరవ వందనాన్ని ఎమ్మెల్యే, క్రీడల అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి పాఠశాల క్రీడల కన్వీనర్ జి.పద్మజ, మండల క్రీడల ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎం.రమేష్, బి.వెంకటేశ్వర్లు, జి.శరత్, జి.జాన్సన్, లక్ష్మీనారాయణ, బి.జయబాబు, వివిధ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క జార్జిరెడ్డి -పీడీఎస్‌యూ

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భారత విద్యార్థి ఉద్యమాలకు పీడీఎస్‌యూ దిక్సూచిలా నిలిచిందని, 50 యేళ్లలో విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూ విద్యార్థుల హక్కుల కోసం శాస్త్రీయ విద్యాసాధన, సమసమాజ స్థాపనే ధ్యేయంగా పీడీఎస్‌యూ పోరాడిందని పీడీఎస్‌యూ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మునిగెలా శివప్రశాంత్ తెలిపారు. శుక్రవారం భద్రాచలం డిగ్రీ కళాశాలలో పీడీఎస్‌యూ 50 వసంతాల స్వర్ణోత్సవాలను పురస్కరించుకుని పోస్టర్ ఆవిష్కరణ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మునిగేలా శివప్రశాంత్ మాట్లాడుతూ . నక్సల్బరీ, శ్రీకాకుళం, గోదావరి లోయ ప్రతి ఘటన పోరాటాల ప్రేరణతో, కత్తుల వంతెనపై నెత్తిటి కవాతు చేసిన పీడీఎస్‌యూ 50 యేండ్ల ఉద్యమ ప్రస్థానంలో ఎందరో విద్యార్థి రత్నాలైన జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్‌ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కోలా శంకర్, రంగవల్లి చేరాలు, రమణయ్య, సాంబయ్యలు, తమ వేడి నెత్తురును దార పోశారని గుర్తు చేశారు. పీడీఎస్‌యూ ఆవిర్భావం నాటి నుంచి అధిక ధరలు, అధిక ఫీజులకు వ్యతిరేకంగా, ఆశ్రిత పక్షపాతం అవినీతికి వ్యతిరేకంగా, కుల వివక్షత, మతోన్మాదానికి వ్యతిరేకంగా మహిళలపై దాడులు, సంక్షేమ హస్టల్స్ సమస్యలపై పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్మెంట్‌కై, యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలపై, పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్మెంట్‌కై, యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేపట్టిందని తెలిపారు. ఈ క్రమంలో 50 యేళ్ళ తరువాత కూడా భవిష్యత్తు తరాలకు మరింత ఉత్తేజాన్ని కలిగిస్తూ పీడీఎస్‌యూ పోరాటాలను కొనసాగిస్తుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సంఘటితంగా ఉద్యమించాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ పట్టణ నాయకులు ఆలం సంజు, కేసరి సాయి, ప్రవీణ్, ఇర్పా బాలు, భవాని, శ్రీహజ, వైష్ణవి, నవ్య, శైలజ, పాల్గొన్నారు.



## శ్రీముత్యాలమ్మ గుడికి నూతన స్టీరింగ్ కమిటీ ఎన్నిక

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారి దేవాలయ నూతన స్టీరింగ్ కమిటీను శుక్రవారం జరిగిన గ్రామసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి దేవాలయ నిర్వహణ కమిటీని ఎంపిక చేసే బాధ్యత స్టీరింగ్ కమిటీ సభ్యులు తీసుకునే వారు. గతంలో ఉన్న స్టీరింగ్ కమిటీ సభ్యుల్లో ఇద్దరు సభ్యులు అనారోగ్యంతో మృతిచెందడం, మరో ఇద్దరు వయో వృద్ధులు కావడం వల్ల నూతన స్టీరింగ్ కమిటీ ఎన్నిక అనివార్యమైంది. శుక్రవారం గత స్టీరింగ్ కమిటీ అధ్యక్షుడు యలమంచి రవికుమార్ అధ్యక్షతన గ్రామస్తుల సమక్షంలో జరిగిన సమావేశంలో నూతన స్టీరింగ్ కమిటీ సభ్యులను గ్రామస్తులు ఎన్నుకున్నారు. నూతన స్టీరింగ్ కమిటీ అధ్యక్షుడిగా యలమంచి రవికుమార్, సభ్యులుగా కెల్లా వేణుగోపాల్, దల్లి అప్పలరెడ్డి, కొత్తూరి సీతారామారావు, ముసలి రాంబాబులను ఎన్నుకున్నారు. అలాగే గౌరవ ఆహ్వాన సభ్యులుగా ఎం.డీ.హలీంఖాన్, కొడాలి లోకేష్‌బాబు, గొట్టిముక్కల సీతారామరాజులను కూడా ఏకగ్రీవంగా గ్రామసభలో ఎన్నుకున్నారు. ఆలయ అభివృద్ధికి నూతనంగా ఎన్నుకున్న స్టీరింగ్ కమిటీ పూర్తి బాధ్యతతో తమకు అప్పగించిన బాధ్యతలను నిర్వర్తిస్తామని, నూతన కమిటీ సభ్యులు ఈ సందర్భంగా తెలిపారు. అలాగే గతంలో ఆలయ అభివృద్ధికి కృషి చేసిన గత స్టీరింగ్ కమిటీ సభ్యుడు, వయోవృద్ధుడు శిరపు వెంకటరమణారెడ్డిని నూతనంగా ఎన్నుకున్న సభ్యులు శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామపెద్దలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రైడే

### -లక్ష్మీనగరంలో ఆర్ఎంపీ క్లినిక్‌లను పరిశీలించిన వైద్యాధికారి పీ.పుల్లారెడ్డి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ము గూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లా రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పీహెచ్‌సీ పరిధిలో ఉన్న అన్ని గ్రామాల్లో ఫ్రైడే డ్రైడే కార్య క్రమాన్ని నిర్వహించారు. నీరు నిల్వను తొలగించడం, ఆయిల్‌బాల్స్ వేయడం, హిమోఫాస్ చల్లడం, తదితర కార్యక్రమాలను నిర్వహించారు. మండల కేంద్రం లక్ష్మీనగరంలో ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించి సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. జ్వరం వచ్చిన వెంటనే ఆశా కార్యకర్తను కానీ, ఏఎన్ఎంను కానీ, పీహెచ్‌సీను కానీ సంప్రదించాలని ప్రజలకు డా.పుల్లారెడ్డి సూచించారు. లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాలలో దోమలు వ్యాప్తి చెందకుండా పరిశ్రం మందును స్ప్రే చేశారు. అనంతరం లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న ఆర్ఎంపీ క్లీనిక్‌లను డా.పుల్లారెడ్డి సందర్శించి యాంటీ బయోటిక్స్, స్టెరాయిడ్స్ ఇంజక్షన్స్ ఇవ్వకూడదని, పరిమితికి మించి వైద్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్ఎంపీ వైద్యులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం పీహెచ్‌సీ హెల్త్ అసిస్టెంట్ గంగాధర్, ఏఎన్ఎంలు, ఆశావర్కర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడి నిమజ్జనంలో గొడవలు పడిన యువత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని చిన్నబండిరేవు గ్రామంలో గురువారం జరిగిన వినాయకుని నిమజ్జన ఊరేగింపు కార్యక్రమంలో గొడవలు పడి ఒక వ్యక్తిని గాయపరిచిన సంఘటనలో దుమ్ముగూడెం పోలీసులు కేసు నమోదు చేశారు. బండిరేవు గ్రామంలో వినాయకుని నిమజ్జన కార్యక్రమంలో కంచుకట్ల మహేష్‌ను కర్రతో తలపై కొట్టగా తలకు గాయాలయ్యాయి. అట్టి సంఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు నిందితులపై దుమ్ముగూడెం ఎస్సై గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కలెక్టరేట్‌ను ముట్టడించిన అంగన్‌వాడీలు



కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 20 - ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం మినీ అంగన్‌వాడీ టీచర్లకు గత నాలుగు నెలలుగా ఫుల్ వేతనం ఇవ్వకుండా కట్ చేసి సగం వేతనం ఇస్తున్నందున ఏఐటీయూసీ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చిన అంగన్‌వాడీలు కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సీతామహాలక్ష్మీ మాట్లాడుతూ... రాష్ట్రంలో ఐసీడీఎస్‌లో పనిచేస్తున్న మినీ అంగన్‌వాడీ టీచర్‌ను నూతన ప్రభుత్వం రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక, శిశు సంక్షేమశాఖా మంత్రి సీతక్క తొలి సంతకం రాష్ట్రంలోని మినీ అంగన్‌వాడీలు 4 వేల సెంటర్లను అప్‌గ్రేడ్ చేశారని, వేతనం కూడా రూ.7750 నుంచి రూ.13650కి పెంచారని, ఇది మూడు నెలల ముచ్చటగానే మారిందన్నారు. కేవలం మూడు నెల రూ.13,650 ఇచ్చి ఇప్పుడు సగం వేతనం మాత్రమే ఇస్తున్నారని, తమ ఖాతాల్లో పాత వేతనం వేస్తున్నారని, ఇది మరింత దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో కంచర్ల జమలయ్య, వేల్పుల మల్లికార్జున్, మోహన్, గొనె మణి, భూక్యా లలిత, పాయం శ్రీలత, రమాదేవి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలపై చర్చించిన ఐఎన్‌టీయూసీ



రుద్రంపూర్, సెప్టెంబర్ 20 - ప్రభాతవార్త: సింగరేణి కొత్తగూడెం ఏరియాజేవీఆర్ సీహెచ్‌పీలో ఏరియా ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్ జేవీఆర్ సీహెచ్ పిట్ సెక్రటరీ నాగేశ్వర రావు ఆధ్వర్యంలో డీజీఎం సోమశేఖర్‌ను కలిశారు. ఇన్సెంట్ గురించి, లిఫ్ట్ గురించి, జేవీఆర్ సీహెచ్‌పీలో మౌలిక వసతులు గురించి మాట్లాడారు. దీనిపై డీజీఎం సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో తీగల క్రాంతికుమార్, భట్టి విక్రమార్క, మురళీకృష్ణ, ఉపేంద్ర, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, నగేష్, సత్యనారా యణలు పాల్గొన్నారు.

## లాభాల వాటా ప్రకటించడం పట్ల హర్షం

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 20 - ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కార్మికులకు లాభాల వాటా 33 శాతం వాటా ప్రకటించడం జరిగిందని, అదే విధంగా తొలిసారిగా కాంట్రాక్టు కార్మికులకు కూడా లాభాల వాటా కింద రూ.5 వేలు ప్రకటించినందుకు ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ హర్షం వ్యక్తం చేశారు. 2023-24 సంవత్సరానికి గాను 70.02 మిలియన్ టన్నుల ఉత్పత్తి, రూ.37,500 కోట్ల టర్నోవర్‌తో 2388 కోట్ల నికర లాభాలు సాధించిందని, కార్మికుల వాటా కింద 33 శాతం ఇవ్వడం ఇది తొలిసారి అన్నారు. ఇందుకు సహకరించిన సీఎండీ బలరాం, సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.



## ఆరోగ్య మిత్రలకు వేతనాలు పెంచాలి

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 20 - ప్రభాతవార్త: ఆరోగ్య మిత్రలకు జీవో నంబర్ 60 ప్రకారం వేతనాలు ఇచ్చి క్యాడర్ మార్పు చేయాలని, కాంగ్రెస్ మేనిఫెస్టోలో హామీ ఇచ్చినట్లు పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ అన్నారు. గత మూడు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్య ట్రస్టులో పని చేస్తున్న వేయి మంది ఔట్ సోర్సింగ్, ఉద్యోగులు తమ క్యాడర్‌ని డీపీవో క్యాడర్‌గా మార్చాలని, జీవో నంబర్ 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని సమ్మె చేస్తుంటే ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, వెంటనే చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కారం చేయాలని, లేని యెడల సీఐటీయూ అనుబంధ సంఘాల నుంచి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చౌక్‌లో ఆరోగ్యశ్రీ ఉద్యోగుల సమ్మె శిబిరాన్ని ప్రారంభించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మచారి, పద్మ, ఈసం వెంకటమ్మ, దొడ్డ రవికుమార్, సత్య తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీలో రుణాలు తీసుకున్న ప్రతీ రైతుకు రుణమాఫీ పథకం అమలు చేయాలి

- మండె వీరహన్మంతరావు




కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 20 - ప్రభాతవార్త: సహకార సంఘంలో రుణాలు పొందిన ప్రతీ రైతుకు రుణమాఫీ వెంటనే అమలు చేయాలని సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు అన్నారు. స్థానిక హౌసింగ్ బోర్డులోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో జరిగిన కార్యవరగ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... గతంలో రుణం తీసుకున్న ప్రతీ రైతుకు ఐటీవల ప్రభుత్వం ప్రకటించిన రుణ మాఫీ పథకం అమలు చేయాలని, అర్హత కలిగిన ప్రతీ రైతుకు రుణ పరిమితి ప్రకారం రుణ మంజూరి చేసేందుకు అవసరమగు నిధులను కొత్తగూడెం సంఘానికి విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వేలుసపల మల్లేష్, కర్నాటకపు రాంచందర్‌రావు, తీట్ల విజయకుమారి, పోటు వెంకటేశ్వర్‌రావు, గుగులోత్ విజయ, కంటెం సత్యనారాయణ, సంఘం సెక్రటరీ పొండ్ల సారయ్యలు పాల్గొన్నారు.

## మాదిగల మేలుకొలుపు యాత్రను జయప్రదం చేయండి



కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 20 - ప్రభాతవార్త: మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ సాధనకై 19 నుంచి డాక్టర్ పిడమర్తి రవి నాయకత్వంలో మాదిగల మేలుకొలుపు యాత్రను జయప్రదం చేయాలని, జిల్లాలను యూనిట్‌గా తీసుకొని షెడ్యూల్ క్యాస్ట్‌లను జనాభా దామాషా ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేయాలని మాదిగ జేఏసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు కోరారు. మాదిగ, మాల, వారి ఉప కులాల ఏ ఒక్కరికీ అన్యాయం జరగకుండా నిరంతరం ఉద్యమాలు చేస్తున్న డాక్టర్ పిడమరిత రవి చేస్తున్న మరో పోరాట వేదిక మేలుకొలుపు యాత్ర జయప్రదం చేయాలని పూలబొకేతో ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గద్దం శ్రీరాం, ఇస్రం నరసింహారావు, జున్ను రవి, కొండల్, దేవరకొండ నరేష్, నారపోగు రామకృష్ణలు పాల్గొన్నారు.

## రామవరంలో శాంతిర్యాలీ



రుద్రంపూర్, సెప్టెంబర్ 20 - ప్రభాతవార్త: మదీనా మజీద్ 14 నంబర్ ఏరియా అహలే సున్నత్ వల్ జమాతే ఆధ్వర్యంలో విశ్వకారుణ్యమూర్తి మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా శుక్రవారం జులూస్ ఏ మహ్మదియ శాంతి ర్యాలీ నిర్వహించారు. టూటౌన్ సీఐ రమేష్, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషాలు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నయీం ఖురేషి, కరీం నవాబ్, సింగిరాల రమేష్, ఫహీం, ఖయ్యూం, ఉస్మాన్, అంకుష్, హుస్సేన్, అసద్, యాకూబ్, ముస్లీం పెద్దలు పాల్గొన్నారు.




### చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## జిల్లాలోని ఉపాధ్యాయులందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

- పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రవి




చంద్రుగొండ, సెప్టెంబర్ 20 - ప్రభాతవార్త: జిల్లాలోని ఉపాధ్యాయులందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రవి అన్నారు. పీఆర్‌టీయూ చంద్రుగొండ మండల నూతన కార్యవర్గ ఎన్నిక సందర్భంగా మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. కేవలం నెల జీతాలపై ఆధారపడి జీవిస్తున్న ఉపాధ్యాయులకు ప్రస్తుత పరిస్థితుల్లో సొంతింటి కల నెరవేరడం లేదని, ఇక్కడి ప్రత్యేక పరిస్థితులు, ప్రత్యేక చట్టాల దృష్ట్యా జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ ప్రభుత్వ నామినల్ ధరతో ఇళ్ల స్థలాలు కేటాయించాలని, దసరా కానుకగా కనీసం 3డీఏలతో పాటు 40 శాతం ఫిట్‌మెంట్‌తో కూడిన పీఆర్‌సీని ప్రకటించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చంద్రుగొండ మండల నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. అధ్యక్షుడిగా ఏ.లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్వరరావు, సహ అధ్యక్షుడిగా సక్రు, కార్యదర్శిగా నరేష్, మహిళా కార్యదర్శులుగా డి.సుకన్య, బేబిరాణి, మండల గౌరవ అధ్యక్షులుగా వెంకటేశ్వర్లును ఎన్నుకున్నారు. వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఎన్నికల అధికారిగా మాజీ మండల అధ్యక్షుడు ఎండీ ఆరీఫ్ హుస్సేన్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జి.వెంకటేశ్వర్లు, ఎంవీఎస్ మూర్తి, వారణాసి వెంకటేశ్వర్లు, ఎండీ వాజీద్, చంద్రశేఖర్, బి.స్వామి, సతీష్, బాలాజీ పాల్గొన్నారు.

## సమాజహితం కోసం మహ్మద్ ప్రవక్త బోధనలు దోహదపడతాయి



కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 20 - ప్రభాతవార్త: శాంతి, సౌభ్రాతృత్వంతో కూడిన మార్గంలో పయనించి శాంతిని నెలకొల్పేందుకు మహ్మద్ ప్రవక్త బోధనలు ఎంతగానో దోహదపడతాయని, తద్వారా విద్వేశాలు లేని సమాజం నిర్మించుకోవచ్చని, అందుకే ప్రతీ ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. మహ్మద్ ప్రవక్త పుట్టిన రోజైన మిలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరించుకొని శుక్రవారం డిపో మజీద్ నుంచి రైల్వే స్టేషన్, బస్టాండ్ సెంటర్ మీదుగా రైల్వే స్టేషన్ మజీద్‌కు చేరుకుంది. అదే విధంగా రామవరం మదీనా మజీద్ నుంచి రామవరం సెంటర్ వరకు వేరువేరుగా శాంతిర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో ముస్లీం మైనార్టీ సంఘాల నాయకులు నయీం ఖురేషి, నాగ సీతారాములు, మైనార్టీ నాయకులు, మజీద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సర్వమానవ సమానత్వాన్ని ఆచరణాత్మకంగా నెలకొల్పిన గొప్ప సంస్కర్త మహ్మద్ ప్రవక్త




పాల్వంచ టౌన్, - ప్రభాతవార్త: సర్వమానవ సమానత్వాన్ని ఆచరణాత్మకంగా నెలకొల్పిన గొప్ప సంస్కర్త మహ్మద్ ప్రవర్త అని స్థానిక షాదీఖానా, ఉర్దూఘర్ చైర్మన్, జామే మసీద్ కమిటీ అధ్యక్షుడు ఎండీ ఫయాజ్ ఉల్ హాసన్ అన్నారు. మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని మీలాదున్నభీ సందర్భంగా శుక్రవారం పట్టణంలో భారీ శాంతి ర్యాలీ ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. స్థానిక జామే మసీద్ నుంచి ప్రారంభమైన శాంతి ర్యాలీ అబునదల్ కలాం టవర్, శాస్త్రీరోడ్, అప్సరా సెంటర్, రాజీవ్‌గాంధీ రోడ్, కూరగాయల మార్కెట్, బస్టాండ్, బీసీఎం రోడ్, అంబేద్కర్ సెంటర్, కెపిస్పీ రోడ్, నటరాజ్ సెంటర్ల మీదుగా ప్రదర్శన చేశారు. తిరిగి జామా మసీద్‌కు చేరుకుంది. జామే మసీద్ ఇమాం మహ్మద్ సర్వరాజ్ ఆలం ఖాద్రీ, ఇబ్రహీం ఖురేషి, షేక్ మీరా సాహెబ్, ఖాజా అహ్మదుల్లాహ్ తదితరులు పాల్గొన్నారు. పట్టణ ఎస్సై సుమన్ తన సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.




## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ

## రెండవరోజు కొనసాగిన పాదయాత్ర



లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 20 - ప్రభాతవార్త: సర్వేజనా సుఖినోభవంతు అందరూ బాగుండాలి... అందులో మేముండాలి అనే నినాదంతో భద్రాద్రి రామన్న సన్నిధి నుంచి ఏడు కొండల వెంకన్న స్వామి దర్శనానికి రెండవ రోజు మహా పాదయాత్రలో భాగంగా నేడు లక్ష్మీదేవిపల్లి, చాతకొండ సెంటర్‌లో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్లు, సిబ్బందిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు లక్ష్మీదేవిపల్లి సెంటర్ నుంచి రామవరం వరకు పాదయాత్రలో పాల్గొన్న ఆత్మకమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్, మధువన్ నాగేశ్వరరావు,తుంపిరి ప్రసాద్, శ్రీనివాస ప్రయాస్, బ్రిక్స్ ప్రొప్రైటర్ ఈదుప్పగంటి శ్రీనివాసరావు, వెంకటరావులు పాల్గొన్నారు.

## కేటీపీఎస్‌లో టీవీఏసీ జేఏసీ కమిటీ ఆవిర్భావ సభ



పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 20 - ప్రభాతవార్త: తెలంగాణ విద్యుత్ సంస్థలో 23,667 మంది ఆర్టిజన్ కార్మికుల కన్వర్షన్ సమస్య చాలా తీవ్రంగా ఉందని, అనేక పోరాటాలు చేసిన తర్వాత కాంట్రాక్టు కార్మికులందరికీ రెగ్యులర్ చేస్తామని గత ప్రభుత్వం చెప్పింది. కానీ చివరి క్షణంలో ఆర్టిజన్ అనే పేరుతో ఒక ప్రత్యేకమైన స్టాండింగ్ ఆర్డర్‌ను తయారు చేసి ఈ 23,667 మందిని మోసం చేరశారు. ఇప్పుడు ఉన్న ప్రభుత్వం ఎన్నికలకు ముందు పాదయాత్రలో నూ, అసెంబ్లీలో ప్రభుత్వం రాగానే ఆర్టిజన్లు అందరికీ ఒకే సంస్థ, ఒకే రూల్స్‌గా పాత విధానం చట్టంలోకి మారుస్తాం అని చెప్పారు. కానీ ఇప్పటి వరకు స్పందించలేదు. ఈ సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ ఆర్టిజన్స్ జాయింట్ కన్వర్షన్ జాయింట్ యాక్షన్ కమిటీని హైదరాబాద్‌లో రాష్ట్ర జేఏసీగా ఏర్పడటం జరిగింది. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్రంలో అన్ని జిల్లాల నుంచి జేఏసీ కమిటీలు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది. అదే విధంగా కేటీపీఎస్ నుంచి 1535 యూనియన్ ఆఫీస్‌లో తోట త్రినాథ్ అధ్యక్షతన కలిసి వచ్చిన యూనియన్ల వారితో సమావేశం ఏర్పాటు చేసుకొని కేటీపీఎస్ టీవీఏసీ జేఏసీ కమిటీని ఏర్పాటు చేరశారు. ఈ సమావేశంకు రాష్ట్ర జేఏసీ కోచైర్మన్ బి.శంకర్, నరసింహారెడ్డి, త్రినాథ్, రాములు,రమేష్,మంగీలాల్,రజినిబాబులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లిని ఘనంగా పంచామృతాభిషేకం

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 20 - ప్రభాతవార్త:



మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మతల్లి ఆలయంలో శుక్రవారం పంచామృతాభిషేకం నిర్వహించారు. దేవస్థాన ఈవో రజినికుమారి ఆదేశాల మేరకు అమ్మవారికి పంచామృతాలతో వైభవంగా అభిషేకం చేశారు. దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద అమ్మవారికి పూజలు చేసిన అనంతరం ఆలయంలో మూల విరాట్‌కు అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

## పిఆర్‌టియు మండల అధ్యక్షులుగా పూర్ణ




ములకలపల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త: పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘ ములకలపల్లి మండల అధ్యక్షులుగా పూర్ణ ఎన్నికయ్యారు. శుక్రవారం మండల కార్యవర్గ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ క్రమంలో పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు డి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై మండల అధ్యక్షులుగా పూర్ణ, ప్రధాన కార్యదర్శిగా జి సీతారంతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ నూతన పిఆర్‌సిని వెంటనే అమలు చేయాలని, సిపిఎస్‌ను రద్దు చేయాలని, డిఎలు వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు కె వెంకటేశ్వరావు, ఎస్ వెంకటేశ్వరావు, రామస్వామి, దస్రు, భూక్యా శంకర్, బి శ్రీనివాసరావు, నాగేశ్వరావు, రవీందర్, జి కృష్ణ, శ్రీదేవి, జయసుధ, స్వరూప, భవాని, వసంత, ఆదిలక్ష్మి, నరసమ్మ, నాగమణి, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పార్కుల్లో శ్రమదానం




కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 20 - ప్రభాతవార్త: స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని పార్కుల్లో శుక్రవారం శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి, 27వ వార్డులోని రాజీవ్ పార్కులో, రెండవ వార్డులోని బుడి పార్కులో శ్రమదానం చేసి కలుపు మొక్కలు, చెత్తాచెదారం తొలగించే కార్యక్రమం నిర్వహించారు. 27, 26, 2వ వార్డు కౌన్సిలర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, జవాన్లు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, మున్సిపల్ కార్మికులు, స్థానికులు పాల్గొన్నారు. అందరితో కలిసి ప్రతిజ్ఞ చేయించారు.

## రంగయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన తుమ్మల యుగంధర్

కామేపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో ఇటీవల మృతి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంబడిపూడి రంగయ్య చిత్రపటానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ శుక్రవారం పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. రంగయ్య మృతి తీరనిలోటు అన్నారు. ఈ కార్యక్రమంలో కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హన్మంతరావు, యువజన కాంగ్రెస్ నాయకులు దొడ్డ వేణు, జక్కంపూడి వెంకటేశ్వర్లు,అంబడిపూడి వెంకటేశ్వర్లు, నాగండ్ల జగ్గయ్య,అంబడిపూడి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ పథకానికి అందరూ ధరఖాస్తులు చేసుకోవాలి: ఎంపీడీవో



పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 20 - ప్రభాతవార్త: ప్రధానమంత్రి విశ్వకర్మ పథకానికి కులంతో సంబంధం లేకుండా వృత్తి పని చేసే వారు ధరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి సూచించారు. స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా కేశవాపురం గ్రామ పంచాయతీలో పారిశుధ్యం, తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా ఇవ్వడం గురించి అవగాహన కల్పించారు. ఎంపీడీవో మాట్లాడుతూ... 18 సంవత్సరాలు నిండి 18 రకాల వృత్తి పనులు చేసుకునే వారు ప్రధానమంత్రి విశ్వకర్మ పథకానికి ధరఖాస్తులు చేసుకోవాలని, ఈ పథకం ద్వారా శిక్షణ కాలంలో రోజుకు రూ.500, రూ.15 వేల విలువైన టూల్‌కిట్, రూ.లక్ష రుణం అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యకమ్రంలో ఎస్‌బీఎం కన్సల్టెంట్ రేవతి, ఏపీవో పోరండ్ల రంగ, ఈసీ పుల్లయ్య, కార్యదర్శులు కృష్ణవేణి, క్షేత్ర సాంకేతిక సహాయకులు సుజాత, శంకర్, ఆవా వర్కర్ అరుణ పాల్గొన్నారు.

## రాష్ట్ర కార్యదర్శిగా భట్టు క్రాంతికుమార్

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 20 - ప్రభాతవార్త:



ఏజెన్సీ పరిరక్షణ కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా పాల్వంచ కరకవాగు గ్రామానికి చెందిన భట్టు క్రాంతికుమార్‌ను రాష్ట్ర కార్యదర్శిగా ప్రకటిస్తూ ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు లాల్‌సింగ్ నాయక్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం లాల్‌సింగ్ నాయక్ మాట్లాడుతూ... విద్యార్థి దశ నుంచి అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ఉన్నత విద్యను అభ్యసించి రాష్ట్రస్థాయిలో జర్నలిస్టుగా అనేక సేవలు అందించిన క్రాంతికుమార్ ఏజెన్సీ ప్రజల సమస్యల గురించి ఏజెన్సీని పరిరక్షించేందుకు ముందుకు రావడం అభినందించాల్సిన విషయం అని రాష్ట్రంలో ఉన్నటువంటి ఏజెన్సీ జిల్లాలో అధికంగా అమాయక గిరిజనులు దవాబ్ది కాలాలుగా స్థిర నివాసం ఉంటున్నారని, ఏజెన్సీ ప్రాంతంలో ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయని, ఏజెన్సీలో ఉన్నటువంటి హక్కులు కాలరాస్తున్న విషయంపై రాష్ట్రంలో ఏజెన్సీ చట్టాన్ని పకడ్బందీగా అమలు అయ్యేలా దవల వారీగా కార్యక్రమాలు చేస్తూ అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని చట్టాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర అధినాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## పంచాయతీలకు నిధులు కేటాయించాలి

ములకలపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు తక్షణమే నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని పూసుగూడెంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజాపాలనలో గ్రామాల అభివృద్ధికి నోచుకోక వెలవెల పోతున్నాయని గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు నత్తనడకన సాగుతున్నాయని, వీధిలైట్‌లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రజాపాలన ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి పథంలో ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. రైతులకు ఎరువులు, పురుగు మందులు సబ్సిడీ ద్వారా అందించాలని, రైతులను మోసం చేసే దుకాణ దారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో హెల్త్ క్యాంప్‌లు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.

# 22,23తేదీల్లో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



మధిరరూరల్, ప్రభాతవార్త:
ఈనెల 22, 23తేదీల్లో కొత్తగూడెంలో జరగనున్న తెలంగాణ ఆటో, క్యాబ్ ప్రైవేట్ మోటార్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆటోయూనియన్ గౌరవాధ్యక్షుడు బెజవాడ రవిబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఆర్వీ కాంప్లెక్స్ వద్ద ఏఐటీయూసీ ఆటోయూనియన్ జిల్లా కార్యదర్శి మోహన్‌రావు, ఆటో కార్మికులతో కలిసి రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ 1969లో ఆటో రిక్షా యూనియన్ మొట్టమొదటి సంఘంగా ఏర్పడి ఉమ్మడి ఏపీలో అనేక సమస్యలపై అలుపెరగని పోరాటాల ద్వారా అనేక సమస్యలను పరిష్కరించిన చరిత్ర ఏఐటీయూసీ ఆటోయూనియన్‌కు ఉందన్నారు. మధిరలో 1980లో ఐదు ఆటోలతో ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఏర్పాటుచేయడం జరిగిందని అది ఇప్పుడు కొన్ని వందలమంది నిరుద్యోగులకు ఉపాధిగా మారి అతిపెద్ద సంఘంగా ఉందన్నారు. ఇప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం వలన ప్రత్యక్షంగా ఆటో, క్యాబ్ డ్రైవర్లకు నష్టం జరిగిందన్నారు. ఈమేరకు కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కార్మికులను ఆదుకుంటామని హామీ అయితే ఇచ్చారు కానీ ఇంతవరకు కార్యరూపం దాల్చకపోవడంతో చూస్తుంటే ఆటో కార్మికుల పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధి అర్థమవుతుందన్నారు. కార్మికులందరూ ఏకమై కొత్తగూడెంలో జరిగే మహాసభలకు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటోయూనియన్ నాయకులు శ్రీనుయాదవ్, భద్రం, బుజ్జీ, అక్కులు, రమేష్, శ్రీనివాసరెడ్డి, రాజేష్, కృష్ణ, సతీష్, ఆంజనేయులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## ఇంటింటి సర్వేను పరిశీలించిన అధికారులు

మధిర సెప్టెంబర్ 20,ప్రభాతవార్త :



పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఇంటింటి సర్వేను పర్యవేక్షించేందుకు శుక్రవారం అధికారులు పోలీస్ స్టేషన్లను సందర్శించారు. ఈ కార్యక్రమ ఖమ్మంజిల్లాకు హెచ్ టు హెచ్ ధృవీకరణ ప్రత్యేక అధికారి డిప్యూటి కలెక్టర్ ప్రసూనాంబ, ఆర్‌డివో ఖమ్మం గణేష్ నాయబ్ తాహశీల్దార్ సురేష్ మధిరలోని గవర్నమెంట్ హై స్కూల్, సిరిపురం పోలింగ్ బూత్ పరిధిలో సర్వే వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి స్థానిక బూత్‌లెవల్ అధికారులతో సమావేశాలను నిర్వహించారు.

## ముగిసిన 2వ రోజు పాఠశాలల స్థాయి క్రీడలు



మధిర సెప్టెంబర్ 20,ప్రభాతవార్త :
మండల స్థాయి క్రీడా పోటీలు శుక్రవారం టివియం ఉన్నత పాఠశాల ఆవరణలో రెండోరోజు కూడా జరిగిన పోటీలలో పట్టణ ఎస్ఐ ఎన్ సంధ్య, తాహశీల్దార్ రాళ్లబండి రాంబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈవో వై. ప్రభాకర్ మాట్లాడుతూ రెండురోజులుగా చక్కని ఆటలు ప్రదర్శిస్తు ప్రేక్షకులను అలరించిన విద్యార్థులందరకీ వారిని తీర్చిదిద్దిన ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. క్రీడలు సజావుగా నిర్వహించడంలో కృషి చేస్తున్న ఆర్గనైజింగ్ సెక్రటరీ చిన్ని



శ్రీహరి శ్రీనివాసరెడ్డిలకు ప్రత్యేక కృతఘ్నతలు తెలిపారు. మండల

స్థాయి రెండోరోజు క్రీడల్లో విజేతల వివరాలు ఇలా ఉన్నాయి. అండర్ 17 బాయ్స్ ఖోఖో విన్నర్స్ టిజీయంఆర్ఎస్, రన్నర్స్ జిహెచ్ఎస్ కైవసం చేసుకున్నాయి, అండర్ 14 గర్ల్స్ వాలీబాల్ విన్నర్స్ జడ్‌పిహెచ్ఎస్ మర్లపాడు, రన్నర్స్ శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ ఆత్కూరు, అండర్ 14 గర్ల్స్ వాలీబాల్ విన్నర్స్ జడ్‌పిహెచ్ఎస్ దెందుకూరు, రన్నర్స్ జడ్‌పీహెచ్ఎస్ మర్లపాడు, అండర్ 17 గర్ల్స్ కబడ్డీ విన్నర్స్ జడ్‌పిహెచ్ఎస్ హరిజనవాడ మధిర, రన్నర్స్ జడ్‌పిహెచ్ఎస్ మడుపల్లి విజేతలుగా నిలిచారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను అప్పగించిన ఎస్ఐ

మధిరరూరల్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:



ఖమ్మం చెరువు బజార్‌కు చెందిన వాసంశెట్టి కృష్ణ అనే వ్యక్తి ఇటీవల మధిరలో ద్విచక్రవాహనంపై వెళ్తుండగా తన సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. ఈమేరకు టౌన్ పోలీస్‌స్టేషన్‌లో కృష్ణ ఫిర్యాదు చేశాడు. ఎస్ఐ ఎన్.సంధ్య విచారణ చేపట్టి ట్రేస్ చేసి పోగొట్టుకున్న ఫోన్‌ను బాధితుడు కృష్ణకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా బాధితుడు ఎస్ఐకు కృతజ్ఞతలు తెలిపారు.

## తలసేమియా బాధితుల కోసం రక్తదానం శిబిరం



మధిరరూరల్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:
బీజేవైఎం రాష్ట్ర నాయకుడు మర్సకట్ల స్వర్ణాకర్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోడీ జన్మదిన వేడుకల్లో భాగంగా శుక్రవారం మధిరలో తలసేమియా వ్యాధిగ్రస్థులు, గర్భిణీ స్త్రీల కోసం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ ప్రారంభించి ప్రసంగించారు. యువత అధిక సంఖ్యలో రక్తదానం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రధాని మోడీ జన్మదిన వేడుకలను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వర రావు, గుగులోతు నాగేశ్వరరావు, అనంత్ ఉపేందర్‌గౌడ్, చిలువేరు సాంబశివరావు, రామిశెట్టి నాగేశ్వరరావు, పాపట్ల రమేష్, కుంచం కృష్ణారావు, కుక్కల రాము, బియ్యవరపు రామకృష్ణ పాల్గొన్నారు.

## ఎజి కళాశాలలో కొబ్బరి చెట్లు ఎక్కడంపై శిక్షణ

అశ్వారావుపేట అర్బన్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:
స్థానిక వ్యవసాయ కళాశాలలో ఈనెల 23 నుండి 28వ తేదీ వరకూ ఆరు రోజుల పాటు కొబ్బరి మిత్రులకు కొబ్బరి చెట్లు ఎక్కడం, వివిధ అంశాలపై నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం జరుగుతుందని కళాశాల నుండి కె శిరీష ఓ ప్రకటనలో తెలిపారు. కొబ్బరి అభివృద్ధి బోర్డు విజయవాడ వారి సహకారంతో జరిగే ఈ కార్యక్రమానికి ఆసక్తి గలవారు శిక్షణలో పాల్గొనాలని అన్నారు. ఇందుకు గాను వ్యవసాయ కళాశాలకు ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోతో రావాలని ముందుగా వచ్చిన 20 మంది అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని వివరాలకు 9642533324కు సంప్రదించాలన్నారు.

## కబడ్డీ పోటీలో శ్రీ గ్లోబల్ విజయభేరి హోరాహోరీగా తలపడిన విద్యార్థులు



చింతకాని ప్రభాతవార్త
మండల పరిధిలో లచ్చగూడెం ఉన్నత పాఠశాలలో జరుగున్న మండల స్థాయి కబడ్డీ పోటీలు శుక్రవారం రెండోరోజు హోరాహరీగా సాగాయి. గడిచిన రెండు రోజులుగా విద్యార్థులు చక్కటి ఆటను ప్రదర్శిస్తూ ప్రేక్షకలను ఆకట్టుకుంటున్నారు. ఈ తరహాలో విద్యార్థులను తీర్చిదిద్ధిన



ఆయా పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయుల ప్రత్యేక పర్యవేక్షణలో హోరాహోరీగా ఇరు జట్టులు తలపడ్డాయి. ఈ క్రమంలో సీనియర్ విభాగంలో శ్రీ గ్లోబల్ విద్యార్థుల జట్టు ఫైనల్‌లో లచ్చగూడెం జిల్లా పరిషత్తు జట్టుపై 34 పాయింట్లు తేడాతో గెలుపొందారు. గార్లపాటి సుస్మిత కెప్టెన్ సారధ్యంలో శ్రీ గ్లోబల్ విద్యార్థులు మొదటి నుంచి లీగ్ మ్యాచ్‌లో వరుస విజయాలతో ఫైనల్‌లో చేరి ప్రత్యర్థి జట్టు లచ్చగూడెం జట్టును చిత్తు చిత్తుగా ఓడించి విజయం సాధించారు. కబడ్డీ పోటీలో మొదటి బహుమతి సాధించిన శ్రో గ్లోబల్ విద్యార్థులను కరస్పాండెంట్ ఇనుకుల్ల దివాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ తన్నీరు రామారావుతో పాటు పలువురు అభినధించారు.

## స్వచ్ఛత హైసేవా కార్యక్రమం



బోనకల్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త
ఖమ్మం రైల్వే రక్షక దళం ఇన్స్‌పెక్టర్ సురేష్ ఆధ్వర్యంలో మన పరిసరాల స్వచ్ఛతపై శుక్రవారం అవగాహన కార్యక్రమం పంచాయతీ పరిధిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ వారి ఇంటిని, పరిసరాలను, వారి గ్రామాలను శుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చునని తెలిపారు.

# ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై బ్యాంకర్లు దృష్టి సారించాలి



### స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించాలి

### బ్యాంకర్లతో డిసిసి, డిఎల్ఆర్‌సి సమావేశం నిర్వహించిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:**

ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై బ్యాంకర్లు దృష్టి సారించి, వాటిని విజయవంతం చేసేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజతో కలిసి బ్యాంకర్లతో డిసిసి, డిఎల్ఆర్‌సి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ రుణమాఫీ జరిగిన రైతులకు సదరు ఫలితం దక్కేలా రుణాలు రెన్యూవల్ చేయడం,వరద బాధితులకు వస్తున్న సహాయ సోమ్ము లావాదేవీలు త్వరితగతిన పూర్తి చేయడంలో బ్యాంకర్ల పనితీరును కలెక్టర్ ప్రశంసించారు. బ్యాంకర్ల సహకారంతో వరద బాధితులకు ప్రభుత్వం సహాయం త్వరగా అందించామన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను సమర్దవంతంగా నిర్వహించేందుకు బ్యాంకర్లు సహకరించాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద యూనిట్ల గ్రౌండింగ్ విజయవంతంగా చేశామని, ప్రస్తుతం గ్రౌండ్ చేసిన యూనిట్లకు అవసరమైన సహాయ సహకారాలు, సలహాలు, ఆర్ధిక అక్షరాస్యత అందించాలని కలెక్టర్ సూచించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద యూనిట్లు ఏర్పాటు చేసిన స్వశక్తి మహిళా సంఘాలతో బ్యాంకర్లు అవగాహన కార్యక్రమం చేపట్టి ఖాతాల నిర్వహణ, ప్రభుత్వ పన్నులు, వ్యాపారం నిర్వహణ, విస్తరణకు చేయాల్సిన కృషి మొదలగు వాటిపై ట్రైయినర్లు వివరించేలా చూడాలన్నారు. జిల్లాలో యువత,మహిళలు ముద్రారుణాలు, స్టాండప్ ఇండియా, ప్రధాన మంత్రి ఉపాధి కల్పన మొదలగు పథకాల ద్వారా ప్రారంభించిన యూనిట్ల స్థితిగతుల సమీక్ష చేయాలన్నారు. వ్యవసాయ ఆధారిత యూనిట్ల ఏర్పాటుకు ఆసక్తిగా ఉన్న రైతులకు అవసరమైన సలహాలు అందించాలన్నారు. బ్యాంకర్లు క్షేత్రస్థాయిలో నిర్వహించే ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పాలసీలను వివరించాలన్నారు. మండల సమాఖ్య సంఘాలతో కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ మాట్లాడుతూ రుణమాఫీకి సంబంధించి సాంకేతికత సమస్యలు ఉన్న బ్యాంకు ఖాతాల వివరాలను సంబంధిత బ్యాంకు మేనేజర్‌లు అప్‌డేట్ చేయాలన్నారు. రుణమాఫీ పూర్తయిన రైతులకు పంట రుణాలు జారీపై దృష్టి సారించాలని అన్నారు. చిన్న సూక్ష్మ తరహా పరిశ్రమల ఏర్పాటుకు బ్యాంకర్లు సంపూ ర్ణంగా సహకరించాలని, ముద్ర రుణాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నూతన మార్గ దర్శకాలను దృష్టిలో ఉంచుకొని రుణపరిమితి పెంచాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజలలో ఆర్థిక అక్షరాస్యత పెంచే దిశగా క్యాంపులను విస్తృతంగా నిర్వహించాలని బ్యాంకర్లకు సూచిం చారు. ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, ఎల్డిఎం శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌బిఐ ఆర్‌ఎం లింగ స్వామి, యుబిఐ ఏజిఎం సుధాకర్, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉరేసుకొని సీఆర్‌పీఎఫ్ జవాన్ ఆత్మహత్య

### -ఛత్తీస్‌గఢ్‌లోని దాంతరి జిల్లాలో ఘటన

**చర్ల, ప్రభాతవార్త :**



ఛత్తీస్‌ఘడ్‌లోని దాంతరి జిల్లాలో ఉరేసుకుని సీఆర్‌పీఎఫ్ జవాన్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనకు సంబంధించి అక్కడ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అర్జుని పోలీసు స్టేషన్ పరిధిలోని దేమర్ గ్రామానికి చెందిన సురేష్‌సోము అనే సీఆర్‌పీఎఫ్ జవాన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఇటీవల జవాన్ నెల రోజుల సెలవుపై ఇంటికి వచ్చాడు. ఈ క్రమంలో గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిసింది. కుటుంబ వివాదాల కారణంగానే ఆత్మహత్యకు పాల్పడినట్లు ప్రాథమిక సమాచారం. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## బీఎస్‌ఎఫ్ జవాన్‌లకు తప్పిన ముప్పు

**చర్ల, ప్రభాతవార్త :**



ఒడిస్సా రాష్ట్రంలోని మల్కాన్‌గిరి జిల్లాలోని కలిమెల పోలీసు స్టేషన్ పరిధిలోని ఒడిగట్ట గ్రామసమీపంలోని అటవీ ప్రాంతంలో పోలీసులే లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులు అమర్చిన ఐఈడీ బాంబును పోలీసులు కనుగొని నిర్వీర్యం చేయడంతో పెనుప్రమాదం తప్పింది. కూంబింగ్‌కు వెళ్ళిన పోలీసులకు ఐఈడీ బాంబు తారస పడడంతో బాంబు స్క్వాడ్ బృందాన్ని పిలిపించి ఐఈడీని వెలికి తీసారు. ఈ ఐఈడీ టిఫిన్ బాంబు సమీపంలో ఎలక్ట్రికల్ డిటోనేటర్‌లు, విద్యుత్‌తీగను స్వాధీనం చేసుకున్నారు.

# అక్రమంగా నిర్మిస్తాం... ఆపేదెవరు..?

**-నోటీసులిస్తే భయపడేది లేదు..!**
**-గ్రౌండ్ ఫ్లోర్లకే అనుతులు...ఆపై మాయిష్టం**
**-నాలాలను కబ్జాచేసికడుతున్నా... చూస్తూ ఉండాల్సిందేనా..!**
**-అధికారులకు సవాల్ విసురుతున్న పలువురు బడాబాబులు**
**-ప్రధాన రహదారికి ఇరువైపులా అనుమతులులేని పలుబహుళ అంతస్తులు**
**-కమిషనర్, టీపీవో హెచ్చరించిన అక్రమ కట్టడాలు ఆగట్లేవు**
**-నాలాపై అక్రమకట్టడాలపై గతంలో కలెక్టర్ సైతం నోటీసులు**
**-వార్డుల అభివృద్ధిపేరుతో అక్రమ కట్టడాలను ప్రజాప్రతినిధులు ప్రోత్సహిస్తున్నారా,,?**
**-పాలనాధికారైనా అక్రమ కట్టడాలపై స్పందించాలని ప్రజల మనవి**

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 20:**

అక్రమంగా కడతం..ఆపే దెవరు..? అక్రమంగా కడుతున్నామని నోటీసులిస్తే భయపడి ఆపేది లే..! కమిషనర్ వచ్చి చెప్పినా...సంబంధిత అధికారులు వచ్చి హెచ్చిరించినా కడుతూనే ఉంటాం. పనిముట్లు ఎత్తుకెళ్లినా పనులు ఆపుతామా ఏంది..ఎవ్వరికి భయపడేది లేదు..మమ్ముల్ని ఎవ్వరేం చేయలేరు..అనే ధీమాతోనో లేక ఎవరి అండదండలతోనే తెలియదు కానీ ఏకంగా ఇల్లెందు పురపాలకం పరిధిలో పలువురు వ్యాపారులు, బడాబాబులు ఇష్టానుసారంగా నిర్మాణాలను చేపడుతున్నారు. మరికొందరైతే ఏకంగా నాలాలను సైతం కబ్జాచేసి బహుళఅంతస్తులకు శ్రీకారం చుట్టి అందంగా నిర్మాణాలకు పూనుకుంటున్నారు. అక్రమ నిర్మాణాలకు సంబందించి స్వయాన పురపాలక కమిషనర్, టిపీవో సిబ్బంది వెళ్లి నిర్మాణాలను అపాలంటూ హెచ్చరించి పనిముట్లను స్వాధీనం చేసుకున్నా సరే మర్నాడు యథావిధంగా లెక్కచేయకుండా నిర్మాణ పనులు కొనసాగిస్తున్నారంటూ పలువురు పుర అధికారులే పేర్కొంటుండటం గమనార్హం. కమిషనర్ స్థాయి అధికారే నిర్మాణాలను ఆపాలంటూ హెచ్చరించినా ఆపే పరిస్థితి లేదంటే వారి వెనుక ఎంతటి వారి అండదండలున్నాయో ఇట్టే అర్థం చేసుకోవచ్చని స్థానికులు పేర్కొంటున్నారు. చిన్న, మధ్యతరగతి వారెవ్వరైనా చిన్నపాటి నిర్మాణాలు చేపడితేనే చుక్కలు చూపించే అధికారులు ఇంత బాహాటంగా నాలాలపై అక్రమంగా నిర్మానాలు చేపడితే ఆపలేకపోతున్నారంటే వెనుకాల ఎవరి అభయం ఉందో



అధికారులకే తెలియాలి మరి. నాలాలపై నిర్మాణాలు చేపడుతున్న విషయం గతంలో కలెక్టర్‌కు ఫిర్యాదు వెళ్లగా నాలాస్థలమని నిర్మాణాలు చేపట్టవద్దని స్థానిక కమిషనర్, రెవెన్యూ అధికారులకు లేక సైతం రాయడం దానిని సైతం లెక్కచేయకుండా నిర్మాణాలు కొనసాగించడమంటే లెక్కలేని తనమనే అనుకోవచ్చని పుర ప్రజలు వాపోతున్నారు. ఇదిలా ఉంటే పట్టణంలోని పలువార్డులలో కొనసాగుతున్న నిర్మాణాలకు సంబందించి స్థానిక ప్రజాప్రతినిధులు మా వార్డు అభివృద్ధి జరగొద్దా అంటూ మాట్లాడుతున్నారని పలువురు పుర సిబ్బంది పేర్కొంటుండటం గమనార్హం. అంటే అక్రమ నిర్మాణాలైనా అభివృద్ధి పేరుతో ప్రోత్సహిస్తున్నారా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయనే చెప్పొచ్చు. ఇల్లెందు పురపాలకంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను ఆదునుగా చూసుకొని మరికందరూ వాటిని భూచిగా చూపించి నాలాలను, ప్రభుత్వ స్థలాలను కబ్జాచేసి నిర్మాణాలను చేపట్టేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

### -గ్రౌండ్‌ఫ్లోర్‌కే అనుమతులు..ఆపై బహుళ అంతస్తులు

అక్రమ నిర్మాణాలు ఒకవైపు కొనసాగుతుంటూ మరోవైపు నామమాత్రంగా గ్రౌండ్ ఫ్లోర్‌కు అనుమతులు తీసుకుని ఏకంగా బహుళ అంతస్తుల నిర్మాణాలు సైతం చేపట్టడం గమనార్హం. ఇల్లెందు ప్రధాన రహదారికి ఇరువైపులా మార్కెట్, జగదాంబ సెంటర్ గవర్నమెంట్ వైద్యశాల ప్రధాన రహదారికి పక్కనే ఈ బహుళ అంతస్తుల పలు నిర్మాణాలు దర్శనమిస్తుండటం చెప్పుకోదగ్గ విషయం. ఈ విషయం మున్సిపల్ అధికారులకు తెలిసి జరిగాయ లేక నిర్మాణాలు పూర్తయ్యాక తెలుసుకున్నారో విచారణ చేపడితే ఇట్టే అర్థమవుతుందని పురప్రజలు బాహాటంగానే మాట్లాడుకోవడం చెప్పుకోదగ్గ విషయం.

### -అక్రమ నిర్మాణాలపై పాలనాధికారి స్పందిస్తారా..?

ఇల్లెందు పురపాలకం పరిధిలో నాలాపై అక్రమ నిర్మాణాలు నిలిపివేయాలంటూ సాక్షాత్తు కమిషనర్ హెచ్చరించినా నిర్మాణం చేపడుతున్న వారిపై జిల్లా పాలనాధికారి స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు అంటూన్నారు. గతంలో కలెక్టర్ ఆదేశాలను సైతం లెక్కచేయకుండా చేపడుతున్న నిర్మాణంపై ప్రస్తుత పాలనాధికారి స్పందించాలని కోరుతున్నారు. అంతే కాకుండా గ్రౌండ్+1 అనుమతులు పొంది బహుళ అంతస్తుల నిర్మాణాలపై సైతం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పురప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

### '-హెచ్చరించినా ఆపట్లేదు: యాదగిరి,కమిషనర్

2వ వార్డులో అక్రమ నిర్మాణంనకు సంబందించి సంబందిత యజమానికి నోటీసులను జారీ చేశాం. పనులు నిలిపి వేయాలంటూ హెచ్చరించాం. టీపీవో సిబ్బంది సైతం పని నిలిపివేయాలంటూ పనిముట్లను సైతం స్వాధీనం చేసుకున్నాం. ఐనా మరలా నిర్మాణాన్ని కొనసాగిస్తున్నారు. టీపీవో అందుబాటులో లేని కారణంగా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోలేకపోతున్నాం. త్వరలోనే చర్యలు తీసుకుంటాం.

# రోప్‌వే ఏర్పాటుకు స్థల పరిశీలన చేసిన కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

ఖమ్మం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త: ఖమ్మం ఖిల్లాపై సందర్శకులు, పర్యాటకులు సౌకర్యవంతంగా వెళ్ళే విధంగా రోప్‌వే ఏర్పాటుకు గాను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ పర్యాటక శాఖ, రెవిన్యూ, సంబంధిత అధికారులతో కలిసి శుక్రవారం స్థల పరిశీలన చేశారు. ఖమ్మం ఖిల్లా ప్రాంతం పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడంలో భాగంగా జాఫర్ బావి పునరుద్ధరణతో పాటు, పర్యాటకులు సురక్షితంగా ఆహ్లాదకర వాతావరణంలో ఖిల్లా పైకి వెళ్లి సందర్శించే విధంగా రోప్‌వే ఏర్పాటుకు గాను జాఫర్ ఉద్ దౌలెమెట్ల బావి వద్ద ఖిల్లా మెట్ల వద్ద ఉన్న స్థలాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రోప్‌వే ఏర్పాటుకు, పార్కింగ్



ఏర్పాటుకు ఎంత మేరకు స్థలం అవసరం ఉంటుంది, ఏరాట్ల నిమిత్తం ఎక్విప్మెంట్ తరలించేందుకు రవాణాపై సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ స్థల పరిశీలనలో



కలెక్టర్ వెంట జిల్లా పర్యాటక శాఖ అధికార సుమన్ చక్రవర్తి, వైజాగ్‌రోప్‌వే కన్సల్టెంట్ కన్వీనర్ వెంకట్, కన్సల్టెంట్ రామకృష్ణ, అధికారులు తదితరులు ఉన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్లరల్, ఖమ్మం రూరల్



## హార్వెస్ట్ ఉపాధ్యాయునికి ఇన్‌స్పైరింగ్ టీచర్ అవార్డ్

ఖమ్మం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త: హైదరాబాద్ సహోదయ స్కూల్ కాంప్లెక్స్ వారు ప్రతిష్ఠాత్మకంగా ఎంపిక చేసే సెల్బ్రీ టీచర్ -2024అధినా అరిస్టియా ఇన్స్‌పైరింగ్ టీచర్ అవార్డ్‌కు తమ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు జి.ఉమా మహేశ్వర రావు ఎంపిక కావడం జరిగిందని హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల యాజమాన్యం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ క్లస్టర్ పరిధిలో గల సిబిఎస్ఇ స్కూల్స్ వారు ఉమ్మడిగా ఏర్పాటైన హైదరాబాద్ సహోదయ స్కూల్స్ కాంప్లెక్స్ ఆధ్వర్యంలో ప్రతి యేటా రాష్ట్ర వ్యాప్తంగా సిబిఎస్ఇ స్కూల్‌లో పనిచేసే ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులను సెలబ్రిటీచర్లుగా ఎంపిక చేస్తారనివారు వివరించారు. 2024 విద్యా సంవత్సరానికిగానూ సిబిఎస్ఇ స్కూల్‌లో పనిచేస్తూ ఉత్తమ సేవలందిస్తూ విద్యార్థులను వివిధ రంగాలలో ఉన్నతంగా ఎదిగేందుకు ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. తమ విద్యా సంస్థలో ఐఐటి ఫౌండేషన్ ఇంచార్జ్‌గా పనిచేస్తున్న గణితశాస్త్ర ఉపాధ్యాయులు గంజి, ఉమామహేశ్వరరావు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం అభినందనీయమన్నారు. గురువారం హైదరాబాద్‌లో జరిగిన అవార్డ్ ఫంక్షన్ వేదికలో ప్రశంసాపత్రాన్ని స్వీకరించడం జరిగిందన్నారు. శుక్రవారం హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపల్ ఆర్.పార్వతిరెడ్డి, అవార్డ్‌కు ఎంపికైన ఉమామహేశ్వరరావును అభినందించి శాలువాతో సత్కరించి, భవిష్యత్‌లో మరింతగా విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు తోడ్పడాలని అభిలషించారు.



## పాలేరు ఎడమ కాల్వ బెడ్ పనులు పూర్తి చేసి నీళ్లందించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**

**యుద్ధ ప్రాతిపదికన రాత్రి వరకు పనులు పూర్తి చేసి పంట పొలాలకు నీళ్లు వదలాలి**

**పాలేరు ఎడమ కాల్వ కెనాల్ బెడ్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త: యుద్ధ ప్రాతిపదికన పాలేరు ఎడమ కాల్వ కెనాల్ బెడ్ పనులు రాత్రి వరకు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందజేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం పాలేరు ఎడమకాల్వ కెనాల్ బెడ్ పనులు జరిగే ప్రదేశాన్ని పరిశీలించారు. కెనాల్ బెడ్ 6 మీటర్ల మేరకు పనులు చేయాల్సి ఉండగా మూడు మీటర్లకు పైగా పనులు పూర్తి అయినట్లు ఇరిగేషన్ సిఇ విద్యాసాగర్ కలెక్టర్‌కు తెలిపారు. కెనాల్ బెడ్ పనులు రాత్రి వరకు పూర్తి చేసి వెంటనే రైతులకు సాగునీరు వదలాలని కలెక్టర్ ఆదేశించారు. పనుల పరిశీలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట ఇరిగేషన్ ఇఇ అనన్య, అధికారులు, తదితరులు ఉన్నారు.

## తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల సమావేశానికి ఉపాధ్యాయులు వందశాతం హాజరవ్వాలి

**కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**

**షెడ్యూల్, చర్చించే ఎజెండా అంశాలు ముందస్తుగా సిద్ధం చేసుకోవాలి**

**ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు, బోధనపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి**

**ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకంపెంచాలి**

**విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో టెలీ కాన్ఫరెన్స్‌ద్వారా దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త: తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలకు ఉపాధ్యాయులు ఖచ్చితంగా హాజరవ్వాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజతో కలిసి, టెలీ కాన్ఫరెన్స్ ద్వారా విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం (పిటిఎం)ల ప్రాధాన్యతను ప్రతిఉపాధ్యాయులు అర్థం చేసుకోవాలన్నారు. పిటిఎంల నిర్వహణకు షెడ్యూల్వ, ఎజెండా అంశాలు ముందస్తుగా సిద్ధం చేసుకోవాలన్నారు. విద్యార్థి వారిగా చదువు తీరును చర్చించాలన్నారు. విద్యార్థి వారిగా వారి తల్లిదండ్రులతో చర్చించేటప్పుడు ఆ విద్యార్థి ఏ సబ్జెక్ట్‌లో వెనుకబడి ఉన్నాడో తెలియజేయాలన్నారు. ముందుగానే హోంవర్క్‌వచ్చి ఇంటికి పంపాలన్నారు. హోంవర్క్ పనితీరుపై క్లాస్‌రూంలోకి వచ్చిన మార్పులపై విద్యార్థి వారిగా చర్చించాలన్నారు. క్లాస్ రూమ్‌లోనే తల్లిదండ్రులను కూర్చోబెట్టి, ఒక చిన్నడెమో క్లాస్ నిర్వహించాలన్నారు. క్లాస్‌రూమ్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన పరికరాలు, పోస్టర్లు, బెంచీలు, టిఎంఎల్‌లపై వివరించాలన్నారు. గతంలో ఎలా బోధించేవారు, ఇప్పుడు ఎలా బోధిస్తున్నారు, వచ్చిన మార్పులపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. చురుకైన విద్యార్థి వెనుకబడిన విద్యార్థితో జతచేయడం వల్ల ఒకరి నుండి ఒకరు నేర్చుకొనే అవకాశం కలుగుతుందన్నారు. క్లాస్‌రూమ్‌లో సౌకర్యాలు ఐఎఫ్‌బిలు, లైట్లు, ఫ్యాన్లు, డ్యూయల్ డెస్క్‌లు, పెయింటింగ్, కొత్త చార్ట్స్ తదితరాలు చూపించి, పాఠశాల వాతావరణంలో వచ్చిన మార్పులు తెలియజేయాలన్నారు. మన ఊరు మన బడి, అమ్మ ఆదర్శ పాఠశాలలు కార్యక్రమం ద్వారా నిర్మించుకున్న టాయిలెట్లు, తరగతి గదులు, త్రాగునీటి వసతి, హ్యాండ్‌వాష్ సదుపాయాలు తదితర కొత్తగా చేపట్టిన మౌళిక వసతులు తల్లిదండ్రులకు చూపాలన్నారు. ఇటీవల వరద ముంపునకు గురైన పాఠశాలల విద్యార్థులకు పాఠ్య నోట్ పుస్తకాలు, బ్యాగ్, పెన్సిల్, పెన్నులు పంపిణీ చేపట్టినట్లు ఇంకనూ అందని వారికి వెంటనే పంపిణీకి చర్యలు తీసుకో వాలని కలెక్టర్ అన్నారు. టెలీ కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ మాట్లాడుతూ దసరా సెలవుల తర్వాత ఎంపిక చేసిన పాఠశాలల్లో సెల్ఫ్ డిఫెన్స్ క్లాసుల నిర్వహణ చేపట్టనున్నట్లు ఇట్టి విషయమై పిటిఎంలలో చర్చించాలన్నారు. తక్కువ హాజరు ఉన్న పాఠశాలలను సందర్శించి హాజరు పెరుగుదలకు చర్యలు చేపట్టనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, ఆర్ఎంఒ రాజశేఖర్, ఏఎంఒ రవి, ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## 22న నెలనెలా వెన్నెల

**శిథిల జీవి నాటిక ప్రదర్శన**

ఖమ్మం కల్చరల్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త: అమరజీవి అన్నాబత్తుల రవీందర్‌నాథ్ కళా సంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో నెలనెలా వెన్నెల కార్యక్రమాన్ని భక్తరామదాసు కళాక్షేత్రంలో ఈనెల 22న నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు అన్నాబత్తుల సుబ్రహ్మణ్య కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో నటరాజ డ్రామాటిక్ అసోసియేషన్ శిథిల జీవి నాటికను ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొన్నం వెంకటేశ్వర్లు, కూరపాటి వెంకటేశ్వర్లు, చెరుకూరు వీరయ్య తదితరులు పాల్గొంటారని తెలిపారు. కళాకారులు, కళాపోషకులు ఈ కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయగలరని కోరారు.

## ముంపు బాధిత విద్యార్థులకు యస్‌బిఐటి ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణీ

ఖమ్మం విద్యావిభాగం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త: వరదలలో సర్వం కోల్పోయిన విద్యార్థులకు తమ వంతు బాధ్యతగా పుస్తకాలను పంపిణీ చేసినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు విద్యకు ఆటంకం కాకూడదనే సదుద్దేశంతో తమ కళాశాల విద్యార్థుల సహకారంతో స్థానిక జలగంనగర్‌లోని జిల్లా పరిషత్ పాఠశాలలో సుమారు 300 మంది విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేశామని కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సామ్సన్ యస్‌బిఐటి చైర్మన్ గుండాల కృష్ణ, విద్యార్థులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఇబ్బందులలో ఉన్న తమ విద్యార్థులను ఆదుకోవడం ఎంతో అభినందనీయమని ఆయన తెలిపారు. తమ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో గత వారం అన్నదానం నిత్యావసర సరుకుల వితరణ,



పలుపాఠశాలలో పుస్తకాల పంపిణీ చేపట్టామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.జి.దాత్రి తెలిపారు. తమ విద్యార్థులు చేపట్టిన ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ గుండాల ప్రవీణ్, అధ్యాపకులు లక్ష్మీపతి తమకు సహకరించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.జి.రాజ్‌కుమార్ తెలిపారు.

## ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జ్యోతి**

ఖమ్మం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త: 2024-25 విద్యా సంవత్సరానికి గాను మహాత్మ జ్యోతిబా పూలే ఓవర్సీస్ విద్యా నిధి పథకం క్రింద ఉపకార వేతనాలకు అక్టోబర్ 15 వరకు దరఖాస్తు చేసుకొనుటకు ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జి.జ్యోతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బిసి, ఈబిసి కులాలకు చెందిన అర్హులైన విద్యార్థిని, విద్యార్థులు ఈ పాస్ వెబ్‌సైట్ తెలంగాణఇపాస్. సిజిజి.గౌట్. ఇన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.




# ఈ నెల 23న బ్లాక్‌డేను జయప్రదం చేయాలి

**- మణుగూరు మండల అఖిలపక్ష కార్మిక సంఘాల పిలుపు**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 20 :*

ఈ నెల 23న జరిగే బ్లాక్‌డే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మణుగూరు మండల అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు కార్మికులకు పిలుపునిచ్చారు. మణుగూరు సీపీఐ కార్యాలయంలో శుక్రవారం జరిగిన అఖిలపక్ష కార్మికసంఘాల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కార్మికవర్గం ఎంతో కష్టపడి పోరాడి హక్కులు సాధిస్తే కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మికుల శ్రమను కార్పోరేట్‌శక్తులకు కారుచౌకగా కట్టబెట్టడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. కార్మిక వ్యతిరేక 4లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి కేంద్రప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాయడానికి పూనుకుందన్నారు. దీనికి వ్యతిరేకంగా జాతీయ, రాష్ట్రకార్మిక సంఘాల పిలుపుమేరకు ఈనెల 23న తలపెట్టిన బ్లాక్‌డే కార్యక్రమంలో కార్మికవర్గం భాగస్వాములై విజయవంతం చేయాలన్నారు. లేబర్ ఆఫీసర్ల, తహశీల్దార్ల, పారిశ్రామిక కేంద్రాల కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు, పెద్దఎత్తున కార్మికవర్గం పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో అఖిలపక్ష కార్మికసంఘాల నాయకులు ఆర్.మధుసూదన్‌రెడ్డి, జి.శ్రీనివాస్, డి.సుధాకర్, ఆర్.భిక్షం, మంగీలాల్, కృష్ణంరాజు, శ్రీలత, సంజీవరెడ్డి, రాజేందర్, నరసింహారావు, జానయ్య, సీతారాములు, రాజబాబు పాల్గొన్నారు.



## సింగరేణి కార్మికులకు లాభాలవాటా ప్రకటించడం పట్ల హర్షం

**- మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ వి.కృష్ణంరాజు**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 20 :*




సింగరేణి కార్మికులకు 33శాతం లాభాలవాటా ప్రకటించడం మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ వి.కృష్ణంరాజు హర్షం వ్యక్తం చేశారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కల ఆధ్వర్యంలో 33శాతం వాటా చెల్లించేందుకు, కాంట్రాక్టు కార్మికులకు రూ.5వేలు బోనస్ ఇచ్చేందుకు నిర్ణయం తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఇందుకు కృషిచేసిన ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్, జనరల్ సెక్రెటరీ త్యాగరాజన్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ. 2412 కోట్లు లాభం సాధించడం కార్మికుల సమిష్టికృషికి నిదర్శనమని, మునుపెన్నడూ లేనివిధంగా సీఎం రేవంత్‌రెడ్డి 33శాతం లాభాలవాటా ప్రకటించడం ఆనందదాయకమన్నారు. ప్రత్యేకంగా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీసీఎం మల్లుభట్టివిక్రమార్కలకు కృతజ్ఞతలు తెలిపారు. బ్రాంచి సెక్రెటరీలు షాబుద్దీన్, సూరపాక రాములు, మిద్దెపాక శ్రీనివాస్, అన్నిగనుల ఫిట్ సెక్రెటరీలు, సేఫ్టీకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ముస్లింల శాంతి ర్యాలీ

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 20 :*




మణుగూరు పట్టణంలో జమా మస్జీద్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జస్నే ఈద్‌మీలాద్‌ఉన్‌నబీ శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ సురక్షాబస్టాండ్ నుంచి పూలమార్కెట్ మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోయినుద్దీన్, ఇస్మాయిల్, జావిద్, ముస్తఫా, సిరాజ్, నూరుద్దీన్, ఖాసిం, ఫజల్, హుస్సేన్, జమా మజ్జీద్ కమిటీ సభ్యులు, ముస్లిం సోదరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## రాష్ట్రబంద్‌ను జయప్రదం చేయాలి

**- ఆదివాసీసేన రాష్ట్ర ఎగ్జిగ్యూటీవ్ మెంబర్ వజ్జా జ్యోతిబసు**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 20 :*



కొమరంభీం ఆసీఫాబాద్ జిల్లా జైనూర్‌లో ఆదివాసీ మహిళపై అత్యాచారయత్నం, హత్యాయత్నం సంఘటనకు నిరసనగా ఈ నెల 21న ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే తెలంగాణ రాష్ట్రబంద్‌ను విజయవంతం చేయాలని ఆదివాసీసేన తెలంగాణరాష్ట్ర ఎగ్జిగ్యూటీవ్ మెంబర్ వజ్జా జ్యోతిబసు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బంద్‌లో ఆదివాసీసేన అనుబంధ సంఘాలైన ఆదివాసీ గ్రామపటేల్ ఫోరం, ఆదివాసీ మహిళ, విద్యార్థి, రైతు, కార్మిక సేవా కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.

## సింగరేణి వృత్తి విద్యాకోర్సులు ప్రారంభం

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 20 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో శుక్రవారం మహిళలకు వృత్తివిద్య శిక్షణ తరగతులు ప్రారంభించారు. మణుగూరు సేవాసమితి అధ్యక్షురాలు దుర్గం సుమతి వృత్తివిద్యా కోర్సులను ప్రారంభించి మాట్లాడారు. సింగరేణి సంస్థ యాజమాన్యం అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని, అందులో భాగంగానే నిరుద్యోగ మహిళలకు టైలరింగ్, బ్యూటీషియన్, మగ్గం, జ్యూట్‌బ్యాగ్ కోర్సుల్లో ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సింగరేణి ఉద్యోగుల కుటుంబాల మహిళలు, స్థానిక, పరిసర సింగరేణి ప్రభావిత ప్రాంత నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం(పర్సనల్) రమేష్, ఇల్లందు లేడీస్‌క్లబ్ సెక్రెటరీ కవిత, సేవాసెక్రెటరీ షాకీరా, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, లేడీస్‌క్లబ్, సేవాసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఛేంజ్ ఆఫ్ క్వార్టర్స్‌కు కౌన్సిలింగ్

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 20 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఛేంజ్ ఆఫ్ క్వార్టర్స్‌కు పైలట్‌కాలనీ ఎంవీటీసీ కార్యాలయం నందు శుక్రవారం హౌస్‌ఎలాట్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. మణుగూరు ఏరియా పీవీకాలనీ నందు ఖాళీగా ఉన్న 114 క్వార్టర్లకు గాను 87మంది ఉద్యోగులు ధరఖాస్తు చేసుకున్నారు. ఎంసీ కార్వర్లు 8మంది తీసుకోవడం జరిగిందని, మిగతా క్వార్టర్లు 20మంది తీసుకున్నట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇన్‌చార్జి ఎస్వోటూ జీఎం వెంగలరావు, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ నాయకులు మేకల ఈశ్వరరావు, వి.కృష్ణంరాజు, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, సెక్యూరిటీ సిబ్బంది బి.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ఏఈ కావ్య**

*పినపాక, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త*

ప్రతినెల మూడో శనివారం విద్యుత్ సరఫరాకు సంబంధించిన మరమ్మతులు చేపట్టే నేపథ్యంలో నేడు శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ కావ్య తెలిపారు. ఈ సందర్భంగా ఏఈ కావ్య మాట్లాడుతూ ఇ.బయ్యారం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో వ్యవసాయం, గృహపరోకరణాల వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో నేటి ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. విద్యుత్ సరఫరా అంతరాయానికి ప్రజల వినియోగదారులు సహకరించాలని కోరారు.

## కాంగ్రెస్ నాయకులు అబద్దాలు మానుకోవాలి

**- మణుగూరు మండల బీఆర్ఎస్‌పార్టీ నాయకులు**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 20 :*



కాంగ్రెస్‌పార్టీ నాయకులు అబద్దాలు మానుకోవాలని పగిడేరు పంచాయతీలో 30కుటుంబాలవారు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌పార్టీలో చేరినట్లు తప్పుడు ప్రకటన చేయడం హాస్యాస్పదంగా ఉందని మణుగూరు మండల బీఆర్ఎస్‌పార్టీ నాయకులు అన్నారు. శుక్రవారం వారు పగిడేరు శాంతినగర్‌లో జరిగిన బీఆర్ఎస్‌పార్టీ సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్‌పార్టీకి సంబంధంలేని ముగ్గురు కాంగ్రెస్‌లో చేరితే 30కుటుంబాలవారు చేరినట్లు ఎలా ప్రకటిస్తారని అన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్‌పార్టీ నాయకులు గువ్వా రాంబాబు, పప్పుల ప్రసాద్, బేతమల్ల సుందర్, వేర్పుల సురేష్, దమల్ల దయాకర్, కొమరం నాగేశ్వరరావు, తుపాకుల నాగేశ్వరరావు, పూనెం రాము, బేతమల్ల యాదగిరి, బూర్గుల ఉప్పయ్య, ఎలగందుల శ్రీనివాస్, వేమునూరి లత, కుంజా వరదయ్య, సోంబోయిన గంగరాజు, సోంబోయిన సారయ్య, కనితి సర్వేశ్వరరావులు పాల్గొన్నారు.

## వరద బాధితులను ఆదుకోవాలి

**-5 సెంట్ల స్థలం ఇవ్వాలి**

**-ప్రజాపంద పార్టీ డివిజన్ నాయకుడు కొండా చరణ్**

*చర్ల, ప్రభాతవార్త :*



వరద బాధితులకు 5 సెంట్ల ప్రభుత్వ స్థలం ఇవ్వాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ ప్రజాపంద పార్టీ డివిజన్ నాయకుడు కొండా చరణ్ డిమాండ్ చేశారు. శుక్రవారం వరద బాధితుల ఆధ్వర్యంలో చర్లలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ అంబేద్కర్ సెంటర్ నుంచి ప్రారంభం అయ్యి తహసిల్దార్ కార్యాలయం వరకు సాగింది. తహసిల్దార్ కార్యాలయం ముందు కొద్దిసేపు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా చరణ్ మాట్లాడుతూ ... గోదావరి పరివాహక ప్రాంతంలో నివాసం ఉండే గ్రామస్తులకు తరుచూ వరద ముప్పు పొంచి ఉంటుందని గతంలో గ్రామస్థాయిలో వరద బాధితులను గుర్తించి సర్వే చేసి వారికి ఇండ్లు కట్టిస్తామని బీఆర్ఎస్ ప్రభుత్వం వాగ్ధానం చేసి నడిపిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా పాలన సాగిస్తుంది అంటూ ఉపన్యాసాలు ఇస్తున్న ప్రజాప్రతినిధులు, మంత్రులు, ఆ దిశగా అడుగులు వేయాలన్నారు. వరద బాధితులకు మైదాన ప్రాంతంలో ఇండ్ల నిర్మాణం కోసం ఐదు సెంట్ల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి వారిని ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొండా కౌశిక్, చిమిడి సుజాత, చెన్నం మోహన్, ఎస్కే మహమ్మదా, తస్నీరు లక్ష్మి, ఆంధ్రయ్య, వరద బాధిత పోరాట సంఘం నాయకులు గోర్ల నాగమణి, కుమారి, సుశీల, పున్నారావు, దేవి, మంగవేణి, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని అందరూ చేపట్టాలి: చైర్మెన్



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

పారిశుద్ధ్య రహిత పురపాలకంగా ఇల్లెందును మార్చేందుకు ప్రతి ఒక్కరూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ చేపట్టాలని పురపాలక చైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం పట్టణంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పట్టణంలోని పలుకూడల్లలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఇల్లెందుకై పుర ప్రజలు పురపాలక సిబ్బందికి సహకరించాలని అన్నారు. వీధుల్లో చెత్తను వేయకూడదని తడిపొడి చెత్తను వేరు చేసి వార్డుకు వచ్చే వాహనాలలో మాత్రమే వేయాలని అన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయడం వల్ల పరిసరాలు దుర్వాసన వెదజల్లడంతో పాటుగా దోమల వ్యాప్తి పెరిగి విషజ్వరాలకు గురికావాల్సిన పరిస్థితి నెలకొంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యాదగిరి, మేనేజర్ అంకుశ్‌షావలి, కౌన్సిలర్ ఆజాం, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని విశ్వకర్మ పథకానికి దఖాస్తుల అహ్వానం

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకంలో భాగంగా రుణాలు పొందాలనుకునే వారు సెప్టెంబర్ 20 నుంచి అక్టోబర్ 1వరకు దరఖాస్తులు చేసుకోవాలని ఇల్లెందు మున్సిపల్ కమిషనర్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పథకానికి 18 కులవృత్తుల అర్హులని తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారు వృత్తి పనులు చేస్తుఉండాలన్నారు. 18కులవృత్తులకు సంబందించి వడ్రంగి, పడవల తయారీ, ఆయుధకవచ తయారీదారులు, కమ్మరి, సుత్తేలు తాళాల తయారీ దారులు, శిల్ప, స్వర్ణకారులు, కుమ్మరి, చెప్పులు కుట్టేవారు, మేస్త్రీ, బుట్టలు అల్లేవారు, కొబ్బరి పీచు అల్లేవారు, బొమ్మల తయారీ, బార్బర్, పూలమాలలు తీయలీ, రజక, వాషర్‌మ్యాన్, టైలర్, చేపలు పట్టే వలలు తయారు చేసేవారు అర్హులన్నారు. దరఖాస్తు చేసుకునే వారు 18 సంవత్సరాలు నిండిఉండాలని, గడిచిన ఐదేళ్లలో ఎలాంటి రుణాలు పొందిఉండకూడదని(ముద్ర, పీఎంస్వానిధి, పీఎంఈజీపీ పథకాల ద్వారా) అన్నారు. ఈ పథకానికి కుటుంబానికి ఒక్కరు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. కుటుంభంలో ప్రభుత్వ ఉద్యోగులు ఉంటే పథకానికి అనర్హులనా తెలిపారు. ఈ పథకానికి ఆన్‌లైన్ సీఎస్‌సీ కేంద్రం ద్వారా అధార్‌కార్డు లింక్ చేయబడిన మొబైల్, రేషన్‌కార్డు, బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్‌లను దరఖాస్తుకు జతపర్చాలన్నారు. మరిన్ని వివరాలకు పురపాలక కార్యాలయంలో సంప్రదించాలని అన్నారు.

## గ్రామపంచాయతీల పారిశుద్ధ్య పనులపై చిన్నచూపు తగదు

గుండాల, ప్రభాతవార్త:



గ్రామ పంచాయతీల పారిశుద్ధ్య పనులపై రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు తగదని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా గుండాల మండల కార్యదర్శి కొమరం శాంతయ్య అన్నారు. శుక్రవారం ఈ మేరకు ఆయన విలేకరులతో మాట్లాడుతూ పంచాయతీలకు నిధుల కొరతతో పారిశుద్ధ్య పనులు పడకేశాయన్నారు. కనీసం గ్రామాలలో బ్లీచింగ్, దోమలమందు సైతం కొట్టడం లేదన్నారు. పారిశుద్ధ్య పనుల లోపంతో గ్రామాల్లో దోమల వ్యాప్తి విపరీతంగా పెరగడం వల్ల ప్రజలు విషజ్వరాల బారిన పడుతున్నారన్నారు. ఇదే విషయాన్ని మండల, జిల్లా స్థాయి అధికారులకు పలుమార్లు విన్నవించినా ఫలితం లేదన్నారు. ఇదే విషయం గ్రామ కార్యదర్శులకు విన్నవిస్తే నిధుల కొరత వల్ల తమ సొంత డబ్బులు వెచ్చించి పనులు చేస్తున్నామని అంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అనేక నిధులు కేటాయిస్తున్నామనే ప్రచారం అవాస్తవమని ఇప్పటికైనా గ్రామపంచాయతీలకు నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు.

## హరిహర క్షేత్రంలో మౌలిక వసతుల కల్పనకై ఎమ్మెల్యేకు వినతి పత్రం



ఇల్లెందు, ప్రభాతవార్త:

పట్టణంలోని జేకే కాలనీలోని హరిహర క్షేత్రంలో మంచినీళ్ల ట్యాంకు, బాత్‌రూంలను ఏర్పాటు చేయాలని ఆలయ కమిటీ పాలకవర్గం శుక్రవారం ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతి పత్రం అందజేశారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి ఆలయకమిటీ చైర్మెన్ గండె సదానందం సమస్యలను వివరించారు. మంచినీళ్ల ట్యాంకు లేకపోవడం వల్ల ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు పడుతున్నారని, అదే విధంగా బాత్‌రూంలను సైతం ఏర్పాటు చేయాలని కోరడంతో ఈ మేరకు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఇంజనీరింగ్ అధికారులను పిలిచి ప్రతిపాదనలను పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త మండలి డైరక్టర్లు కండె రమేశ్, చంద్రశేకర్, ఎల్లయ్య, విజయ, పద్మావతి, నాగేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి సైదులు, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## లక్షల్లో వసూళ్ల ఆరోపణలు అవాస్తవం

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఇల్లెందు మండల స్థాయి పాఠశాల క్రీడలు రెండవరోజు బాలురకు నిర్వహించారు. శుక్రవారం సింగరేణి పాఠశాల క్రీడామైదానంలో గురవారం నిర్వహించారు. వివిధ పాఠశాలల నుంచి 500 మంది బాలురు వివిధ క్రీడలలో ఉత్సాహంగా పాల్గొన్నారని క్రీడల కన్వీర్ రాంబాబు, ఎంఈవో కృష్ణయ్య అన్నారు. మూడు మండలాల పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు సమన్వయ సమావేశం నిర్వహించి క్రీడలను నిర్యాహించాలని తీర్మాణం చేశామన్నారు. తీర్మాణం మేరకు మండలస్థాయిలో రూ.500, జోన్ స్థాయికి రూ.500 మొత్తంగా రూ.1000 మాత్రమే వసూళ్లు చేయడం జరిగిందన్నారు. స్వచ్ఛందంగా వచ్చిన విరాళాలను క్రీడల నిర్వహణలో భాగంగా మెమోంటోస్, సర్టిఫికేట్స్, మెడల్స్ కొనుగోలు చేశామన్నారు. సింగరేణి సంస్థ అనుమతితో క్రీడామైదానం ఉపయోగించుకుంటున్నామన్నారు. ప్రతి పాఠశాల నుంచి విద్యార్థులకు భోజనం వారి వారి పాఠశాలల నుంచి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రూ.లక్షల్లో వసూళ్లకు పాల్పడ్డట్టు వచ్చిన నిరాధార ఆరోపణలు అవాస్తవమని అన్నారు. క్రీడల నిమిత్తం ఖర్చుచేసిన ప్రతి పైసాకు జవాబుదారిగా ఉంటామని తెలియజేశారు. ఈ ఆరోపణలు ఖండిస్తున్నామన్నారు.

## కొత్తచట్టాలపై పోలీసుల అవగాహన



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

కొత్తచట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఇల్లెందు డీఎస్పీ చంద్రబాను అన్నారు. శుక్రవారం జిల్లా ఎస్పి రోహిత్‌రాజ్ ఆదేశాల మేరకు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, కొత్తబస్టాండ్ ప్రాంతంలో చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జులై 1వ తేదీ నుంచి అమలులోకి వచ్చిన కొత్తచట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఇప్పటి వరకు ఉన్న పాతచట్టాలు ఐపీసీ, సీఆర్‌పీసీ చట్టాలు రద్దయ్యాయని, వీటి స్థానంలో జాతీయ న్యాయ సహిత, భారతీయ నాగరిక్ సురక్షా చట్టాలు అమలులోకి వచ్చాయన్నారు. చట్టాలపై విద్యార్థిని విద్యార్థులు సైతం అవగాహన కలిగి ఉండాలని అన్నారు. దేశంలో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని సైబర్ నేరగాళ్ల బారిన పడి ఎంతో మంది మోసపోతున్నారని తెలిపారు. ప్రమాదాలు జరిగిన సమయంలో అప్రమత్తంగా ఉండాలని గోల్డెన్ అవర్ చాలా మని అన్నారు. కీలకమైన సమయంలో సీపీఆర్ చేయడం వల్ల ప్రాణాలు కాపాడవచ్చన్నారు. డ్రైవర్లు సైతం నిబంధనలు పాటిస్తూ వాహానాలను నడపాలని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు సిఐ బత్తుల సత్యనారాయణ, టేకులపల్లి సిఐ సరేశ్ తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## టేకులపల్లి సెంటర్‌లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం.. మురుగు నీరంతా ఇంట్లో, షాపుల్లోకి..





టేకులపల్లి, ప్రభాతవార్త, సెప్టెంబర్ 20:

టేకులపల్లి మండల కేంద్రంలోని బోడ్ క్రాస్‌రోడ్ సెంటర్‌లో చిన్న వాన పడినచాలు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో ఇండ్ల,షాపుల్లోకి వరద,బురద నీరు చేరుతుండడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు.శుక్రవారం టేకులపల్లిలో పడిన వర్షానికి ఇరువైపుల సరైన కాలువలు లేక ఇళ్లలోనికి వరదనీరు భారీగా చేరడంతో టేకులపల్లి సెంటర్ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇళ్లలోకి చేరి నీరు ఇబ్బందులు పడాల్సి వస్తుందని,షాప్‌లు వర్షాకాలం షాపులు నడుపలేని పరిస్థితి ఏర్పాడుతుందని బాధపడుతున్నారు.ప్రధాన కూడలిలో నడిచేవారు,వాహనదారులు వెళ్ళలంటే ఇబ్బంది పడుతున్నారు. డ్రైనేజీలు లేని చోట నిర్మాణాలు ఏర్పాటు చేసి నీటికి పోయే విధంగా మార్గం చూడాలని వేడుకుంటున్నారు.పలుమార్లు అధికారలకు ప్రజా ప్రతినిధులకు చెప్పినం పట్టించుకోవట్లేదని ఆవేధన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు,అధికారులు చూసిన పట్టించుకొని సమస్యకు పరిష్కరించాలని కోరుకుంటున్నారు.

## దుమ్ము ధూళి సమస్యను పరిష్కరించాలి : ఎమ్మెల్యే కోరం

టేకులపల్లి, ప్రభాతవార్త, సెప్టెంబర్ 20:



టేకులపల్లి మండలంలోని దాసుతండా పంచాయతీ సమీపంలో కోయగూడెం ఓసీ నుంచి వచ్చే లారీల వలన రోడ్లపై దుమ్ముధూళి ఇండ్ల లోనికి రాకుండా చేయాలని శుక్రవారంకోయగూడెం ఓసీ పీవో శ్రీనివాస్‌తో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చెప్పారు.ఈ మేరకు దాసుతండా పంచాయతీ గ్రామస్తుల ఇబ్బందులను అడిగి ఎమ్మెల్యే తెలుసుకున్నారు. కోయగూడెం ఓసీ పీవో మాట్లాడినట్లు మూడు పూటల ట్యాంకర్‌తో నీటికి పిచికారీ చేయాలని, నూ తన రోడ్డును నిర్మించాలని,ప్రస్తుతం మరమ్మతులు చేపట్టాలని సూచిం చారు.

## హింది టీచర్‌గా కొనసాగించాలి

టేకులపల్లి, ప్రభాతవార్త, సెప్టెంబర్ 20:

టేకులపల్లి మండలంలోని బద్దుతండా సమీపంలోని ఉన్న తెలంగాణ స్టేట్ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (టీజీఈఎమ్ఆర్ఎస్)లో టీజీటీ హింది టీచర్‌గా నన్ను అన్యాయంగా తీసివేశారని తిరిగి కొనసాగించాలని వాంకుడోత్ ప్రేమ్‌లాల్ అన్నారు.టేకులపల్లి ప్రెస్ క్లబ్‌లో విలేకరులు సమావేశంలో శుక్రవారం టీజీటీ హింది టీచర్ ప్రేమ్‌చంద్ మాట్లాడుతూ..తెలంగాణ స్టేట్ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (టీజీఈఎమ్ఆర్ఎస్)లో టీజీటీ హింది టీచర్‌గా 2023నుంచి 2024 వరకు అవుట్ సోర్సింగ్‌లో కొనసాగనని అన్నారు. టీజీటీ హింది టీచర్ పోస్టులు బద్దుతండా టీజీఈఎమ్ఆర్ఎస్‌లో రెండు ఉన్నాయని రెండు పోస్టులు అవుట్ సోర్సింగ్ ఇద్దరం చేసేవారిమని కాని ఈ విద్య సంవత్సరానికి ఒక పోస్ట్ రెగ్యులర్ పోస్ట్ టీచర్ వచ్చారని దీంతో ఇద్దరిలో ఒకరు బయటికి వెళ్ళల్సి వచ్చిందన్నారు. దీంతో ఇద్దరికి డెమో టెస్ట్ నిర్వహించారని ఇందులో నన్ను క్వాలిఫ్ చేసి ఈ విద్య సంవత్సరానికి నెలపైనే కొనసాగించారన్నారు. అంతలో ఐటీడీఏ పీవో నుంచి మరోక టీజీటీ హింది టీచర్‌ను తీసుకోవాలని నన్ను తొలగించాలని ఉత్తర్వులు జారీ చేశారు. నేను పుట్టకతో వికలాంగుడిని నాకు వేరే పనిరాదని, ఐటీడీఏ పీవో, ఈఎమ్ఆర్ఎస్ అధికారులు నాకు న్యాయం చేయాలని ప్రాధేయపడ్డారు.

# మండల స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

## విద్యార్థులకు బహుమతులు ప్రధానం

*దమ్మపేట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:*
మండల స్థాయిలో జరుగుతున్న ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీల్లో అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పాల్గొన్నారు. మండల పరిధిలోని పార్కెలగండి ఆశ్రమ పాఠశాలలో మూడు రోజులుగా జరుగుతున్న మండల స్థాయి క్రీడా పోటీలు ఎంతో ఉత్సాహంగా జరిగాయి. కాగా ముగింపు రోజు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జారె క్రీడాకారులను పరిచయం చేసుకొని వారితో కలిసి సరదాగా కబడ్డీ ఆడారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించి మండలానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఇక్కడ గెలిచిన వారు జిల్లా, రాష్ట్ర స్థాయిలో గెలుపొంది ప్రతిభ కనబర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ కీసరి లక్ష్మి, మండలంలోని పలు



పాఠశాలల హెచ్ఎంలు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విజేతలు వీరే:

అండర్ 14 బాలుర విభాగం వాలీబాల్‌లో ప్రధమ చీపురుపల్లి ఆశ్రమ పాఠశాల, ద్వితియ గండుగులపల్లి పాఠశాల జట్లు విజయం సాధించగా కబడ్డీలో దమ్మపేట ప్రధమ, గండుగులపల్లి ద్వితియ, ఖోఖోలో గండుగులపల్లి ప్రధమ, దమ్మపేట ట్రైబల్ వెల్ఫేర్ ద్వితియ బహుమతులు సాధించాయి. అండర్ 14 బాలికల విభాగంలో వాలీబాల్‌లో ప్రధమ గొల్లగూడెం, ద్వితియ అంకంపాలెం, కబడ్డీలో ప్రధమ గొల్లగూడెం, ద్వితియ మల్కారం, ఖోఖోలో ప్రధహ గండుగులపల్లి ఏకలవ్య



పాఠశాల, ద్వితియ గండుగులపల్లి హైస్కూల్ జట్లు నిలిచాయి. అదే విధంగా అండర్ 17 బాలుర విభాగం వాలీబాల్‌లో ప్రధమ చీపురుగూడెం, ద్వితియ దమ్మపేట హైస్కూల్ జట్టు, కబడ్డీలో ప్రధమ మందలపల్లి, ద్వితియ దమ్మపేట, ఖోఖోలో ప్రధమ దమ్మపేట, ద్వితియ మందలపల్లి జట్లు సాధించాయి. బాలికల అండర్ 17 విభాగంలో వాలీబాల్‌లో ప్రధమ దుర్గం గొల్లగూడెం, ద్వితియ అంకంపాలెం, కబడ్డీలో ప్రధమ అంకంపాలెం, ద్వితియ నాచారం హైస్కూల్, ఖోఖోలో ప్రధమ ఏకలవ్య గండుగులపల్లి, ద్వితియ గండుగులపల్లి హైస్కూల్ జట్టు నిలిచాయి.

# పొట్టి శ్రీరాములు పేరు యథావిధిగా కొనసాగించాలి

## తెలుగు యూనివర్శిటీ పేరు మార్చడాన్ని విరమించుకోవాలి
## అశ్వారావుపేట ఆర్యవైశ్య సంఘం డిమాండ్

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*
హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్చి సురవరం ప్రతాప్ రెడ్డి యూనివర్శిటీగా పెట్టడాన్ని విరమించుకోవాలని అశ్వారావుపేట ఆర్యవైశ్య సంఘం డిమాండ్ చేసింది. శుక్రవారం స్థానిక పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో మండల ఆర్యవశ్య సంఘ



అధ్యక్షులు శిమకుర్తి శ్రీనివాసరావు మాట్లాడారు. ప్రభుత్వాలు వారి స్వార్థం కోసం భాషా ప్రయుక్త రాష్ట్రాల సాధనలో ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు పేరును తొలగించడం తెలుగు జాతిని అవమానించడమేనని అన్నారు. తెలుగు రాష్ట్రాల ఆవిర్భావం కోసం నిరాహార దీక్ష చేసి ప్రాణ త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు అని అన్నారు. సురవరం పేరు పెట్టాలంటే ఏదైనా కొత్త నిర్మాణాలు చేసి దానికి పెట్టుకుంటే తమకేమి అభ్యంతరం లేదని కాని ఇలా మహానుభావుల పేర్లు తొలగించడం హేయమైన చర్య అని అన్నారు. దీనిని ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని పొట్టిశ్రీరాములు పేరును తెలుగు విశ్వవిద్యాలయానికి యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి శిమకుర్తి తాతా శ్రీనివాసరావు, పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు జల్లిపల్లి లోక్‌నాధ్ గుప్త, ఆర్యవైశ్య ప్రముఖులు కొణిజర్ల ఉమామహేశ్వరరావు, తోకల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి క్రీడా పోటీల్లో బిసి బాలుర విద్యార్థుల సత్తా

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*
మండల స్థాయిలో జరిగిన క్రీడా పోటీల్లో స్థానిక బిసి బాలుర గురుకుల విద్యార్థులు సత్తా చాటారు. అండర్ 17 విభాగంలో ఖోఖో ప్రధమ స్థానం, కబడ్డీ ప్రధమ స్థానం, అథ్లెటిక్స్ రన్నింగ్ 100మీటర్స్‌లో ప్రధమ, ద్వితియ స్థానాలు, 400ల మీటర్స్ విభాగంలో ప్రధమ, ద్వితియ స్థానాలు కైవసం చేసుకున్నారు. అదే విధంగా అండర్ 14 విభాగంలో ఖోఖో ప్రధమ, అథ్లెటిక్స్ రన్నింగ్ 100 మీటర్స్ ప్రధమ, ద్వితియ స్థానాలు, 400ల మీటర్స్ ప్రధమ, ద్వితియ స్థానాలను కైవసం చేసుకున్నారు. అంతే కాకుండా ఈ క్రీడల్లో ఓవరాల్ చాంపియన్‌గా బిసి గురుకుల పాఠశాల నిలిచిందని ఇంతటి విజయాన్ని అందించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ రేణుకా రాణి, పిఇటి వసంత్, సిబ్బంది అభినందించారు.





సత్తా చాటుతున్న బిసి పాఠశాల విద్యార్థి:

స్థానిక బిసి బాలుర గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న కాట్రాల అశోక్ కుమార్ మండల స్థాయి క్రీడల్లో సత్తా చాటాడు. ఈ నేపధ్యంలో మండల స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబర్చి ఓవరాల్ చాంపియన్‌గా నిలిచాడు. అండర్ 17 విభాగంలో ఖోఖో, కబడ్డీ జట్టులకు కెప్టెన్‌గా వ్యవహరించి విజయం వైపుకి తీసుకెళ్ళాడు. అదే విధంగా అథ్లెటిక్స్ రన్నింగ్ 100 మీటర్లు, 400ల మీటర్‌ల పరుగు పందెంలో ప్రధమ స్థానంలో నిలిచి జోనల్ మీట్‌కు సలెక్ట్ అయ్యాడు. నిరుపేద కుటుంబంకు చెందిన అశోక్ బిసి బాలుర పాఠశాలలో చదువుతూ క్రీడల్లో ప్రతిభ కనబర్చడం పట్ల పాఠశాల సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

## సంక్షేమ బోర్డు ద్వారానే పథకాలు అమలు చేయాలి

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:*
బిల్డింగ్ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారానే సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించే నిర్ణయం వెనక్కి తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానికంగా జరిగిన సమావేశంలో అర్జున్ మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ బోర్డు ద్వారా భవన నిర్మాణ కార్మికులకు అమలౌతున్న ప్రమాద, సహజ మరణం, ప్రసూతి, పెళ్ళి కానుక ఈ నాలుగు రకాల పథకాలు అమలును ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించేందుకు కార్మిక శాఖ



ద్వారా ప్రభుత్వం పిలిచిన టెండర్‌ల ప్రక్రియను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు రంగ, వెంకన్నబాబు, కృష్ణ, శ్రీను, చెన్నారావు, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## అప్పారావుపేట పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే జారె



*దమ్మపేట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని అప్పారావుపేట ప్రభుత్వ పాఠశాలను అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శుక్రవారం తనిఖీ చేశారు. గ్రామంలో పాత అంగన్‌వాడీ భవనం శిధిలావస్థకు చేరుకొని ప్రమాదకరంగా ఉందని ఎమ్మెల్యేకి స్థానికులు తెలపగా ఆ భవనాన్ని కూల్చి విద్యార్థులు ఆడుకునే విధంగా ఏర్పాటు చేపిస్తానని అన్నారు. ఆ పనులు జరుగుతుండగా పాఠశాలకు వెళ్ళి పరిశీలించారు. అనంతరం అదే గ్రామంలో అనారోగ్యంతో వైద్యశాలలో చికిత్స పొంది ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న కారుమంచి శ్రీకాంత్ తల్లిని జారె పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అక్కడ నుండి వెంకటాద్రిగూడెం గ్రామంలో బీరవెల్లి వారి వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ:

మండలంలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ నేపధ్యంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండి పలు సమస్యలపై వచ్చిన వారి నుండి దరఖాస్తులు స్వీకరించి వాటిని పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు.

## వ్యక్తిత్వ వికాస శిక్షణలు సద్వినియోగం చేసుకోవాలి



*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:*
వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే బిసి వెల్ఫేర్ బాలికల పాఠశాల, కళాశాలలో ఎమ్మెల్యే సహకారంతో ఇన్‌స్పైర్ అండ్ ఇగ్నైట్ ఫౌండేషన్ డైరెక్టర్ దాసరి రంజిత్ బృందం విద్యార్థులకు అవగాహన కల్పించారు. దండి సుధాకర్, ఉప్పుపు రాములు కలిసి ఉన్నత చదువులపై అవగాహన వాటి ప్రాముఖ్యత, ఉపాధి అవకాశాలు, మానవతా విలువలు, ఉపాధ్యాయుల తల్లిదండ్రుల గొప్పతనం, ఉత్తమ ఫలితాలు సాధించడానికి మెమోరీ టెక్నిక్, క్రమ శిక్షణ వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. కాగా జారెకు ముందుగా పాఠశాలలో ఘన స్వాగతం పలుకగా అనంతరం విద్యార్థుల ఆద్వర య్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పీహెచ్‌డీ పట్టా పొందిన గిరిజన యువకుడు

### గురువుల బోధనలు విజయానికి మూలం : శ్రీనివాస్

కారేపల్లి, సెప్టెంబర్ 20, (ప్రభాతవార్త) :
సింగరేణి మండలం సూర్యతండా గ్రామానికి చెందిన అజ్మీర శ్రీనివాస్ అనే విద్యార్థికి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్‌లో జెఎన్టీయు కాకినాడ విశ్వవిద్యాలయంచే పీహెచ్‌డీ ప్రదానం చేశారు. చిన్ననాటి నుండి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా గురువుల బోధనలను ఆకలింపు చేసుకొని పట్ల శ్రమకు శ్రీనివాస్‌కు ఫలితం లభించింది. వివరాల్లోకి వెళితే సింగరేణి మండలం సూర్యతండా గ్రామానికి చెందిన అజ్మీర బిక్యా మారోని దంపతుల కుమారుడైన శ్రీనివాస్ కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఈసీఈ విభాగమందు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా వరంగల్‌లో



పనిచేస్తున్నాడు. ప్రాథమిక విద్యను శ్రీనివాస్ 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు సూర్యతండా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించాడు. అదే విధంగా 6,7వ తరగతులు కారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఖమ్మంలో గల బేబీమూన్ హైస్కూల్‌లో చదువుకున్నాడు. ఇంటర్ ఒంగోలులోను, బిటెక్ హుజూరాబాద్, ఎంటెక్ వరంగల్‌లో పూర్తి చేశాడు. అనంతరం 2018వ సంవత్సరంలో పీహెచ్‌డీలో ప్రవేశం పొంది 2024లో పట్టా పొందారు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగంలో చేసిన పరిశోధనలకు గాను గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజ్ ప్రొఫెసర్ వివికెడివి ప్రసాద్, టటీయుకే కాకినాడ ఈసీఈ విభాగం ప్రొఫెసర్ డా॥ బి లీలాకుమారి వీళ్ళ పర్యవేక్షణలో ప్రొఫెసర్ డా॥ జై పద్మజారాణి , డైరెక్టర్ ఆఫ్ ఎవల్యూషన్ జేఎన్టీయుకే కాకినాడ ప్రెస్ నోట్ పీహెచ్‌డీ డిగ్రీ ప్రకటించారు. ఈ సందర్భంగా పీహెచ్‌డీ పట్టా పొందిన శ్రీనివాస్ మాట్లాడుతూ.... ప్రాథమిక విద్య యందు విద్యార్థులు మంచి లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగితే ఫలితం సాధించవచ్చునేది నా అనుభవం ద్వారా తెలిసిందన్నారు. నాకు సహకరించిన యూనివర్సిటీ అధ్యాపక బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# గందరగోళం వార్డుల విభజన

### వార్డుల మార్పుతో అయోమయంలో ఓటర్లు నివాసం ఒక వార్డులో... ఓటు హక్కు మరో వార్డులో అధికారుల తీరుతో గందరగోళం

కారేపల్లి, సెప్టెంబర్ 20,, (ప్రభాతవార్త) :
గత 20సంవత్సరాలుగా తాము ఇదే కాలనీలో ఇదే వార్డు (8)వలో ఉంటున్నామని, మా ప్రమేయం లేకుండా వేరే వార్డుకి ఓటు ఏలా బదిలీ అవుతాయని ఓటర్లు అధికారుల తీరుతో నివాసం ఒక వార్డు అయితే వార్డుల విభజన జరిగిందని ఓటర్లు తమ ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు. వివరాల్లోకి వెళితే.... మండల కేంద్రంలోని కారేపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో ప్రభుత్వ సూచనలతో కుటుంబ సభ్యులందరూ ఒకే వార్డులో ఉండాలనే ఉద్దేశ్యంతో ఓటర్ల మర్జింగ్ ప్రక్రియను చేపట్టారు. బూత్ లెవెల్ ఆఫీసర్‌తో వేరే వార్డులో ఉన్న తమ కుటుంబాలను అందరినీ ఒకే వార్డులో ఉంచే ప్రయత్నం చేశారు. కానీ బీసీ కాలనీకి చెందిన సుమారు 120మంది ఓటర్ల జాబితా 8వ



వార్డు నుండి 9వ వార్డులోకి మారడంతో అక్కడి ప్రజలు అవాక్కయ్యారు. తాము ఊహ తెలిసినప్పటి నుండి బీసీ కాలనీలోనే ఉంటూ ఈ వార్డు (8వ) నుండి ఓటు హక్కును వినియోగించుకుంటున్నామని, మాకు తెలియకుండా మా ఓటన్లను 9వ వార్డుకి ఏలా మారుస్తారని అధికారులను ప్రశ్నిస్తున్నారు. అధికారులు చేసిన పనికి తాము ఒక వార్డులో నివసిస్తూ వేరొక వార్డులో ఓటు హక్కును వినియోగించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కాలనీ అభివృద్ధి కోసం కలిసికట్టుగా పనిచేసుకుంటున్న మమ్మల్ని వేరే వార్డుకి మరల్చడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. కుటుంబ సభ్యులందరూ ఒకే వార్డులో ఒకే దగ్గర మర్జింగ్ చేయాల్సింది పోయి.. ఇలా అస్తవ్యస్తంగా వార్డుల విభజన చేయడం ఏమిటని తమ ఆవేదనను మీడియా ముందు వెళ్ళబోసుకున్నారు. అనంతరం తాము నివాసం ఉంటున్న వార్డులోనే ఓటు హక్కు కావాలని ధరఖాస్తులను గ్రామ పంచాయితీ కార్యదర్శి నవీన్‌కు అందజేశారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని రాజకీయ నాయకుల ప్రోత్సాహంతో ఈ విధంగా వార్డుల విభజన జరిగిందా...? అనే మీ మాంసలో బీసీ కాలనీ ప్రజలు చర్చించుకుంటున్నారు.

**- సమస్యను పరిష్కరిస్తాం... ఇన్‌చార్జ్ ఎంపీడీవో రమేష్**

ఈ విషయంపై ఇన్‌చార్జ్ ఎంపీడీవో రమేష్‌ను వివరణ కోరగా... అలా చేయలేదని కుటుంబ సభ్యులందరూ ఒకే వార్డులో ఉండేలా మర్జింగ్ చేయడం జరిగిందని అన్నారు. వార్డుల మార్పుపై అభ్యంతరాలుంటే గ్రామ పంచాయితీలో ధరఖాస్తు చేసుకోవాలని, ధరఖాస్తుల పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు.

# మండలస్థాయి క్రీడల ప్రారంభించిన జైపాల్

వైరా, సెప్టెంబర్20,(ప్రభాతవార్త):
వైరా మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో వైరా మండలస్థాయి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల స్కూల్ గేమ్స్‌ను మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపాల్ చైర్మన్ జైపాల్, మున్సిపాల్ కమీషనర్ వేణు, ఎంఈవో వెంకటేశ్వర్లు క్రీడల పతాకాన్ని ఎగరవేసి గౌరవ వందనం చేశారు. అనంతరం జరిగిన సభలో జైపాల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలను ప్రోత్సహిస్తూ సమాజంలో మంచి గుర్తింపు పొందాలని కోరారు. క్రీడల వలన మానసిక ఉల్లాసం ధృఢత్వం కలిగి





ఉంటారని అన్నారు. మండలస్థాయిలో జరిగే క్రీడల్లో మంచి ర్యాంకులు సాధించి జిల్లా, రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వపాఠశాలలను కార్పోరేట్ స్థాయిలో విద్యను అందిస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపాల్ కమీషనర్ వేణు, వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ నమత, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాయితీపై రూ. 938లకే విద్యుత్ మీటర్

తల్లాడ, సెప్టెంబర్ 20, (ప్రభాతవార్త)
తల్లాడ మండలంలో గృహజ్యోతి పథకం క్రింద లబ్దిదారులకు రాయితీపై రూ. 938లకే విద్యుత్ మీటర్ మంజూరు చేయడం జరుగుతుందని ట్రాన్స్‌కో ఏఈ రాజేష్ తెలిపారు. 500 వాట్ల విద్యుత్ వినియోగం కలిగిన వారు ట్రాన్స్‌కో కార్యాలయంలో డబ్బులు చెల్లిస్తే రెండు రోజుల వ్యవధిలో మీటర్ బిగిస్తామని తెలిపారు. లబ్దిదారుని ఆధార్ కార్డు జిరాక్స్, పాస్‌ఫోటో, గ్రామపంచాయితీ ధృవీకరణ పత్రం తీసుకురావాలని కోరారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# ఐఏఎస్ ఆమ్రపాలిని కలిసిన టీపీసీసీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు

కారేపల్లి,సెప్టెంబర్ 20, (ప్రభాతవార్త) :
కారేపల్లి మండల కేంద్రానికి చెందిన తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల హైదరాబాదులో శుక్రవారం ఐఏఎస్ అధికారి ఆమ్రపాలిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ.... గతంలో వరంగల్ జిల్లాలో కలెక్టర్‌గా పని చేసినప్పుడు ఆమ్రపాలి తనకు పరిచయం అని, ఈ రోజు అనుకోకుండా ఆమెను కలవడం జరిగిందన్నారు. వరంగల్ జిల్లాలో ఆమె చేసిన సేవలను ఇరువురు గుర్తు చేసుకున్నామని మంజుల తెలిపారు.



# హెచ్‌ఎం నామాకు ఘన సన్మానం

కారేపల్లి,సెప్టెంబర్ 20, (ప్రభాతవార్త) :
సింగరేణి మండలం శాంతినగర్ ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన నామా నాయక్ బదిలీపై వెళ్లిన పదోన్నతిపై వచ్చిన ఉపాధ్యాయులకు గురువారం శాంతినగర్ ఆశ్రమ పాఠశాలలో ఘనంగా పాఠశాల సిబ్బంది విద్యార్థులు సన్మానం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మ అధ్యక్షతన జరిగిన సన్మాన సభలో సన్మాన గ్రహీత నామా నాయక్ మాట్లాడుతూ.... పాఠశాల అభివృద్ధికి నిబద్ధతతో పనిచేశానని ఉపాధ్యాయ సిబ్బంది సహకారంతోనే సాధ్యపడిందని అన్నారు. ఉపాధ్యాయులు కూడా పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా వచ్చిన రాందాస్, శ్రీనివాస్, నాగేశ్వరరావు, బాల్‌సింగ్, రామారావులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ ఘాతంతో రైతు మృతి

కారేపల్లి, సెప్టెంబర్ 20, (ప్రభాతవార్త) :
విద్యుత్ ఘాతంతో రైతు మృతి చెందిన సంఘటన శుక్రవారం సింగరేణి మండలంలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించి గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.... మండల పరిధిలోని చిన్నమడంపల్లి గ్రామ పంచాయితీ కొత్తూరుతండా గ్రామానికి చెందిన ధారావత్ హాథీరాం (40) వ్యవసాయ పనుల నిమిత్తం శుక్రవారం మధ్యాహ్నం తన చేనుకు వెళ్ళి విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందాడు. హాథీరంకు భార్య నాగమణి, కుమార్తె దీక్ష, కుమారుడు భవ్యన్‌లు ఉన్నారు. హాథీరం మృతి పట్ల గ్రామంలో భిన్న కథనాలు వినిపిస్తున్నాయి. హాథీరాం వ్యవసాయ భూమికి సమీపంలో మరొకరు కోతుల కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ తీగ తగిలి హాథీరాం మృతి చెందినట్లు గ్రామంలో గుసగుసలు వినిపిస్తున్నాయి.



## అతుకుల బొతుకుల బిపి ఆపరేటర్లతో వైద్యం

**- పెనుబల్లి సిహెచ్‌సిలో సరిగాలేని వైద్యపరికరాలు**
**- పనిచేయని ఆపరేటర్లతో ఖచ్చితత్వంలేని బిపి నమోదు**
**- రోగులు ఎక్కువగా రావడం వలన పరికరాలు సరిగ్గాలేవంటున్న సిబ్బంది**

*పెనుబల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త*

పెనుబల్లి ప్రభుత్వ ఏరియా వైద్యశాల నందు రోగులకు బిపి నిర్ధారణ చేసే ఆపరేటర్‌కు ఉపయోగించే గాలిని నింపే బల్బ్ పగిలిపోయి అతుకులు బొతుకులుగా కాలం వెళ్ళదీస్తున్నారు. ఆ బల్బ్‌కు రోగులకు వేసే ప్లాస్టర్‌ను అతికించి బిపి ఆపరేటర్‌కు గాలి నింపే ప్రయత్నం చేయడం, ఆ ప్లాస్టర్ సరిగ్గాలేక బిపి నమోదు సరిగా లేకపోవడం తూతూ మంత్రంగా బిపి నమోదు చేయడం పరిపాటిగా మారింది. అదేంటని సిబ్బందిని ప్రశ్నిస్తే రోగులు ఎక్కువ మంది రావడం వలన పరికరాలు పాడయ్యాయని, ఎంత మందికి అని చేస్తామని ఉన్న వాటితోనే సరిపెడుతున్నామని సమాధానం ఇస్తున్నారు. మండలంలో నిత్యం రద్దీగా ఉండే ప్రభుత్వ వైద్యశాలకు రోజు వందలాదిగా పరిసర గ్రామాల నుండి వైద్యం కోసం ఎంతో నమ్మకంతో వైద్యానికి వస్తున్న రోగులకు ఈ రకంగా ఖచ్చితత్వం లేని వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయడం ఎంత వరకు సమంజసం అని పలువురు రోగులు ప్రశ్నిస్తున్నారు. వైద్య పరీక్షల



కోసం అవసరమైన పరికరాలను తెప్పించుకోవడంలో సిహెచ్‌సి వైద్యులు, సిబ్బంది దృష్టి పెట్టడం లేదని, సరైన వైద్య పరికరాలు లేకపోవడంపై రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సిహెచ్‌సి సూపరెండెంట్ ఇకనైనా వైద్యపరీక్షలు చేసే పరికరాలపై దృష్టి పెట్టి, వైద్యశాలకు అవసరమైన వైద్యపరికరాలను సంబంధిత శాఖ నుండి తెప్పించుకుని ఖచ్చితమైన పరీక్షలు చేసి, ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని మండల ప్రజలు కోరుతున్నారు.





**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## ఓసీల్లో నిలిచిన 3.80 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి

**20 లక్షల క్యూ.మి. మట్టికి అంతరాయం**
**10 రోజుల వర్షానికి 4 వేల 200 లక్షల గ్యాలన్‌లు నిలిచిన నీరు**

*సత్తుపల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:*

తుఫాను ప్రభావం మూలంగా ఇటీవల 10 రోజులపాటు ఎడతెరపిలేకుండా కురిసిన వర్షానికి సత్తుపల్లిలోని జలగం వెంగళరావు, కిష్టారం ఓపెన్ కాస్టు గనులల్లోకి 4 వేల 200 లక్షల గ్యాలన్‌ల నీరు చేరడంతో పై రెండు గనుల్లో 3 లక్షల 80 వేల టన్నుల బొగ్గుకు, 20 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి వెలికి తీతకు తీవ్ర అంతరాయం కలిగింది. ప్రతి రోజు జలగం వెంగళరావు ఓపెన్ కాస్టు గనుల్లో రోజుకు 30 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి గాను 1 లక్షా 75 వేల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ వెలికి తీస్తున్నారు. కిష్టారం ఓపెన్ కాస్టు గనిలో రోజుకు



8వేల టన్నుల బొగ్గు, 50 వేల క్యూబిక్ మీటర్ల (ఓబి) మట్టి వెలికి తీస్తున్నారు. ఇటీవల గత పది రోజుల పాటు కురిసిన వర్షాల ప్రభావానికి పై రెండు ఓసీల్లో నీరు అధికంగా చేరడం వల్ల జలగం వెంగళరావు ఓపెన్‌కాస్టు గనుఇలో ఓసీలో చేరిన నీటిని బయటకు తీయడానికి 11 పంపుల ద్వారా 240 పవర్‌పుల్ గల (హెచ్‌పి)తో నీటిని బయటకు తోడుతున్నామని, ఈ నీరంతా బయటకు వెళ్లడానికి మూడు నెలల సమయం పడుతుందని ప్రాజెక్టు అధికారి ఎన్‌వీఆర్ ప్రహ్లాద్ ప్రభాతవార్తకు చెప్పారు. ప్రస్తుతం బొగ్గు ఉత్పత్తి తీయడానికి ఏ విధమైన ఆటంకం లేకుండా రైట్ సైడ్‌లో ఉన్న దిబ్బ నుండి ప్రతి రోజు అన్ని



షిఫ్ట్‌లు యదావిధిగా నడుస్తున్నాయని తెలిపారు. కిష్టారం ఓపెన్ కాస్టులో ఇటీవల కురిసిన వర్షానికి 7 లక్షల గ్యాలన్‌ల నీరు చేరగా, ఇట్టి నీటిని ఐదు పంపుల ద్వారా 240 ( హెచ్‌పి ) పవర్‌గల పంపుల సహాయంతో 45 రోజుల్లో నీటిని బయటకు తీయనున్నట్లు ప్రాజెక్టు అధికారి ఎంవి నర్సింహారావు చెప్పారు. ప్రస్తుతం బొగ్గుకు ఏ విధమైన ఆటంకం లేకుండా బొగ్గు ఉత్పత్తి జరుగుతుందని పై ప్రాజెక్టు అధికారులు ప్రహ్లాద్, నర్సింహారావులు తెలిపారు.

## రోషమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే మట్టా దంపతులు

*తల్లాడ, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త*

అనారోగ్యంతో మృతిచెందిన మండల పరిధిలోని అన్నారుగూడెంకు చెందిన తల్లాడ సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు మాతృమూర్తి రోషమ్మ పార్ధీవదేహాన్ని శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్‌లు సందర్శించి, పూలమాలలువేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి, సంతాపం



తెలిపారు. 15 సంవత్సరాల పాటు రోషమ్మ గ్రామపంచాయితీకి కాంగ్రెస్ పార్టీ నుండి వార్డు సభ్యులుగా పనిచేసి, ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నారు. నివాళులర్పించిన వారిలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భాగం నీరజా చౌదరి, మాజీ డిసి కమిటి చైర్మన్ మారెళ్ళ లక్ష్మణరావు, దుండేటి వీరారెడ్డి, అన్నారుగూడెం మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత, మాజీ ఎంపిటిసి తాళ్ళ జోసెఫ్, కొమ్మినేని వెంకటేశ్వరరావు, కెవి. మారెళ్ళ మల్లిఖార్జునరావు, దగ్గుల రఘుపతిరెడ్డి, తుమ్మలపల్లి రమేష్, రాయల రాము, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## గోపాలపేట లో పశువైద్య శిబిరం

*తల్లాడ, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త*



జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ వైరా, జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ సంయుక్తంగా మండల పరిధిలోని గోపాలపేట గ్రామంలో శుక్రవారం పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ నిస్సి జోషి పశువులను పరీక్షించి 28 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్సనందించారు. లింగ నిర్ధారణ వీర్యం వలన పుట్టిన రెండు దూడలను పరీక్షించారు. ఈ శిబిరంలో 45 గేదె దూడలకు నట్టల నివారణ మందులు త్రాగించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ టి. నాగభూషణం, ఎం. వెంకటేశ్వర్లు, గోపాలమిత్రలు డి. వెంకటేశ్వర్లు, జి. రమేష్, ఆర్. లక్ష్మణరా వు, దాసు, మరియ, నాగరాజు, వరలక్ష్మి, చొక్కారావు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

*తల్లాడ, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త*



అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై బి. కొండలరావు హెచ్చరించారు. గత రెండు రోజుల నుండి మండలంలోని గొల్లగూడెం కట్లేరు వాగు నుండి ఇసుక అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారం అందుకున్న ఎస్సై ట్రాక్టర్ యజమానులను తీవ్రంగా హెచ్చరించారు. ఈ సందర్భంగా ట్రాక్టర్ యజమానులను పిలిపించ మాట్లాడటం జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా ట్రాక్టర్ యజమానులు ఇసుక తరలిస్తే కఠినమైన చర్యలుంటాయని ఎస్సై హెచ్చరించారు. ఎవరికైనా ఇసుక కావాల్సి వస్తే సంబంధిత అధికారులు అనుమతి పొందాలని సూచించారు. గ్రామస్థులు కూడా ఇసుకను ఎవరైనా తరలిస్తుంటే తమకు సమాచారం అందించాలని కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## మొక్కలు నాటిన ఎమ్మెల్యే రాగమయి



*పెనుబల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త*

మండల పరిధిలోని మండాలపాడు గ్రామంలో గల వశిష్ఠ వెంచర్‌లో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్‌లు వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కల్లూరు, పెనుబల్లి ఎఎంసి చైర్మన్ భాగం నీరా ప్రభాకర్ చౌదరి, ఎంపిడిఓ, ఎఫ్‌డిఓ, అటవీ శాఖ అధికారులు, ప్రభుత్వ అధికారులు, పెనుబల్లి మండల గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రేష్ఠం

**పోషణ్ అభియాన్ కార్యక్రమంలో సిడిపివో**



*సత్తుపల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:*

బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు పట్టించడం వల్ల పాలలో వ్యాధినిరోధక శక్తినిచ్చే గుణాలుంటాయని సిడిపీవో కనకదుర్గ తల్లులకు సూచించారు. గర్భిణులు, బాలింతలు తల్లిపాల విషయంలో జాగ్రత్తలు తీసుకొని పిల్లలకు ఈ ముర్రుపాలు పట్టించడం వల్ల ఆ పిల్లలకు వ్యాధి నిరోధకశక్తిని అందించే విధంగా ఉంటాయని ఈ విషయంలో తల్లులు శ్రద్ద తీసుకోవాలని ఆమె సూచించారు. గంగారం సర్కిల్ సూపర్ వైజర్ గంగాజలం ఆధ్వర్యంలో శుక్రవారం గంగారంలో అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్ నిర్వహించారు. కిషోర బాలికలు, శ్యామ్‌మామ్ పిల్లల యొక్క ఆ రోగ్యం గురించి గంగారం వైద్యాధికారి డా. అవినాష్ వారి సిబ్బంది ఆధ్వర్యంలో సిడిపివో కనకదుర్గ పరీక్షలు చేయించి పోషణ్ అభియాన్ గురించి ర్యాలీ నిర్వహించి తల్లులు, పిల్లలు, కిషోర బాలికలచే ప్రతిజ్ఞ చేయించారు. కిషోర బాలికలకు పోషకారహారం, వ్యక్తిగత పరిశుభ్రత, తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఉన్న ఆహారం గురించి, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ తదితర విషయాలపై దాసరి వీరారెడ్డి హైస్కూల్ అవగాహన కల్పించారు. గంగారం కేంద్రంలో ఐదుగురికి సీమంతాలు నిర్వహించి గర్భిణులు తీసుకోవాల్సిన ఆహారం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ జయరాజు, సూపర్‌వైజరన గంగాజలం, అంగన్‌వాడీ టీచర్లు షకీనా, సౌభాగ్య, గంగా భవానీ, విజయ లక్ష్మీ, కృష్ణ కుమారి, జ్యోతి సౌభాగ్యవతి, తల్లులు, పిల్లలు ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*తల్లాడ, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త*

తల్లాడ విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల దృష్ట్యా నేడు (శనివారం) ఉదయం గం. 9.00ల నుండి గం. 11.00ల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఏఈ రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలో గల అన్ని గ్రామాలకు, పరిశ్రమలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఎన్ఎస్‌పి సబ్‌డివిజన్ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయండి

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:*

సాగర్ జలాలను సరఫరా చేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలని, ఈ మేరకు ఈ నెల 21వ తేదీన సిపిఎం, రైతు సంఘం సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టనున్న నేలకొండపల్లి ఎన్ఎస్‌పి సబ్‌డివిజన్ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకుడు రచ్చ నర్సింహారావు పిలుపు నిచ్చారు. శుక్రవారం నేలకొండపలి లోని సిపిఎం కార్యాలయం నందు తెలంగాణ రైతు సంఘం మండల జనరల్‌బాడీ సమావేశం ఆపార్టీ నాయకుడు కట్టెకోల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేవంలో రచ్చ నర్సింహారావు



మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వలన వేలాది ఎకరాలలో రైతులు సాగు చేసిన వరి, పత్తి, మిర్చి, చెరకు పంటలు నీట మునిగి తీవ్ర నష్టం వాటిల్లిందని ఆయన చెప్పారు.

వరదల వలన సాగర్ కాలువలకు గండ్లు పడి సాగునీటి సరఫరాకు తీవ్ర ఆటంకం ఏర్పడిందని ఆయన చెప్పారు. కాలువల గండ్లు పూడ్చటంలో అధికారులు విఫలమైనారని ఆయన విమర్శించారు. సంభందిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి యుద్ద ప్రాతిపధికన గండ్లు పడిన కాలువలకు మరమ్మత్తులు చేసి సాగర్ జలాలను సరఫరా చేసి ఎండిపోతున ౖ పంటలను కాపాడాలని, లేనిచో ఆంధోళనలు మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు, మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల సిపిఎం నాయకులు ఏటుకూరి రామారావు, దుగ్గి వెంకటేశ్వర్లు, పగిడికత్తుల నాగేశ్వరరావు, బెల్లం లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజం కోసం కృషి చేయాలి

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:*

ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని డిపివో ఆశాలత వెల్లడించారు. ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె చెప్పారు. స్వచ్ఛ భారత్ మిషన్ ప్రారంభమై పదవ వార్షికోత్సవంను పురస్కరించుకుని జాతిపిత మహాత్మాగాంధి జయంతి వేడుకలలో భాగంగా స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా శుక్రవారం నేలకొండపల్లి నందు జిల్లా పంచాయతీశాఖ ఆధ్వర్యంలో వివిద ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బందితో స్వచ్ఛతా హి భారత్ సేవా కార్యక్రమంను విజయవంతంగా నిర్వహించారు. నేలకొండపల్లి గ్రామ వీధులలో వారు పారిశుద్ధ్యపు పనులు నిర్వహించారు. వీధులను



ఊడ్చి శుభ్రం చేసారు. చెత్తా, చెదారంను తొలగించారు. గృహిణులకు తడిచెత్త, పొడిచెత్త సిగ్రిగేషన్ చేసే విధానం పైన వారు అవగాహన కల్పించారు. సులభ కాంప్లెక్స్ నిర్వహణ గురించి వివరించారు. అలాగే, ప్రభుత్వ సాంఘిక సంక్షేమశాఖ గురుకుల పాఠశాల, కళాశాల నందు విద్యార్ధినులతో కల్సి వారు శ్రమధానం పనులు నిర్వహించారు. విధ్యార్ధినులతో మానవహారంగా ఏర్పడి వారు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పివో రాంబాబు, నేలకొండపల్లి



ఎంపిడివో యం.యర్రయ్య, ఎంపివో సిహెచ్.శివ, సిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ కే.రాజేష్, ఏపివో ఆర్.సునీత, ఏపిఎం బి.అశోకరాణి, పిహెచ్‌సి హెచ్ఇవో బి.వీరన్న, నేలకొండపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి పి.శ్రీనివాసకుమార్, చెరువుమాధారం, ముజ్జుగూడెం, కొరట్లగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శులు బోడ భాష, ఎస్‌కే.మన్వర్‌పాషా, టి.రవి, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామదీపికలు, ఆశవర్కర్‌లు, వైద్య సిబ్బంది

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలి

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:*

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ శ్రేణులు ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండి రమేష్ పిలుపు నిచ్చారు. శుక్రవారం అనాసాగరం గ్రామం నందు సిపిఎం పార్టీ గ్రామశాఖ మహసభ ఆపార్టీ నాయకుడు ఎడ్ల తిరుపతిరావు అధ్యక్షతన జరిగింది. తొలుత అమరవీరుల స్థూపాల వద్ద గల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సిపిఎం పార్టీ జండాను సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు తుమ్మలపల్లి వెంకటనర్సయ్య ఆవిష్కరించారు. అనంతరం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సిపిఎం పార్టీ జాతీయ కార్యదర్శిసీతారాం ఏచూరి సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో బండి రమేష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను



పరిష్కరించడంలో ఘోరంగా విఫలమైనాయని ఆయన విమర్శించారు. కాంగ్రేస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో విఫలమైనారని ఆయన ధ్వజమెత్తారు. గ్రామాలలో అధికారుల ఆధ్వర్యంలో ప్రజాపాలన సాగుతున్న ప్రజల సమస్యలు పరిష్కారం జరగటం లేదన్నారు. గ్రామాలలో పారిశుద ్ధ్యం లోపించి ప్రజలు అనారోగ్యంతో బాధ పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. వరదలతో పంటలు, ఇళ్ళు నష్టపోయిన బాధితులకు నేటి వరకు నష్టపరిహారం చెల్లించలేదని ఆయన చెప్పారు. గండ్లు పడిన కాల్వలకు మరమ్మత్తులు జరిపి వెంటనే సాగర్ నీరు విడుదల చేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలని ఆయన డిమాండ్ చేసారు. అర్హులైన రైతులు అందరికి వెంటనే రుణమాఫీ అమలు చేయాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో అనాసాగరం సిపిఎం గ్రామశాఖ-1 కార్యదర్శిగా నున్నా మధుసూదనరావు, గ్రామశాఖ-2 కార్యదర్శిగా బొడ్డు మధులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సభలో సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల సిపిఎం నాయకులు ఏటుకూరి రామారావు, మందడపు మురళీకృష్ణ, పగిడికత్తుల నాగేశ్వరరావు, మారుతి కొండలరావు, పాపినేని వెంకటేశ్వర్లు, దండా సూర్యనారాయణ, బొడ్డు నారాయణ, గడిపూడి వెంకటేశ్వర్లు, కర్రి నర్సింహారావు, బొడ్డు రాము, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ కార్యాలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

*కల్లూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త*

కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయాన్ని, మార్కెట్ గోదాంను శుక్రవారం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో రికార్డులను పరిశీలించి, మార్కెట్ కమిటిలో



త్వరలో నిర్మించబోయే విశ్రాంతి భవన నిర్మాణ మ్యాప్‌ను అధికారుల ద్వారా తెలుసుకుని నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరికి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి, మండల యువ నాయకులు ఆళ్ళకుంట నరసింహారావు, పాపబత్తిని నగేష్, తురాబ్ అలీ, ఎఎంసి సూపర్‌వైజర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## ప్రజల సంక్షేమం, అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం:రాయల





*నేలకొండపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:*

పేద ప్రజల సంక్షేమం, అభివృద్దే రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర గిడ్డంగుల సంస్ద చైర్మన్ రాయల నాగేశ్వరరావు వెల్లడించారు. శుక్రవారం మూటాపురం గ్రామంలో మృతి చెందిన కాంగ్రేస్ నాయకుడు చావా రామయ్య భౌతికకాయంను డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాదు కల్సి సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నేలకొండపల్లి గ్రామంకు చెందిన కొత్తకొండ రామచంద్రం భౌతికకాయంను వారు సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు . గువ్వలగూడెంలో మృతి చెందిన వంగూరి వెంకయ్య మృతిని పురస్కరించుకుని కుటంబ సభ్యులను పరామర్శించారు. మృతుల కుటుంబాలకు వారు తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. విలేకరులతో రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ వచ్చే అక్టోబర్ నెలలో కొత్త రేషన్ కార్డుల కోసం అర్హులైన వారి నుంచి ప్రభుత్వం ధరఖాస్తులు స్వీకరించనున్నదని ఆయన చెప్పారు. ఇందుకోసం ఈ నెల ఆఖరులోగా మార్గదర్శకాలు రూపొందించనున్నట్లు ఆయన చెప్పారు. జనవరి నుంచి ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు ఆయన చెప్పారు. ఈ సీజన్ నుంచే రైతులు పండించే సన్నాలకు రూ.500లు బోనస్ ఇవ్వనున్నట్లు ఆయన చెప్పారు. వచ్చే అక్టోబర్ నెలలో హెల్త్ కార్డులను ప్రభుత్వం జారీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఏఎంసి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్ , కాంగ్రేస్ ఎస్సీసెల్ విభాగం జిల్లా చైర్మన్ బొడ్డు బొందయ్య, కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, యువజన కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ కుమార్, మండల కాంగ్రేస్ నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ, మామిడి వెంకన్న, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, మైసా శంకర్, గుడిబోయిన వెంకటేశ్వర్లు, బొలికొండ వెంకన్న, గుడిమళ్ళ మధు, మహబూబ్‌పాషా, గడిపల్లి నవీన్, బెల్లం వాసు తదితరులు పాల్గొన్నారు.

## బొల్లా వెంకట్‌రెడ్డికి ఆర్యవైశ్యుల సన్మానం

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*



నాగార్జున జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ ఉమ్మడి నాల్గొండ జిల్లా చైర్మెన్ బొల్లా వెంకట్‌రెడ్డిని ఆర్యవైశ్య సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టణంలోని ఆమ్‌బజార్ ప్రముఖ వ్యాపార అద్దంకి రవికుమార్ ఆహ్వానం మేరకు జ్యువెలరీ సందర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల అధ్యక్షుడు గౌరిశెట్టి కృష్ణ, నాయకులు పడిదల నవీర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాబోలు మణికిరణ్, ఎలుగూరి వినోద్, అప్పన్న, ఉమాశంకర్‌లు శాలువాతో ఘనంగా సన్మానించారు

## చైన్ స్నాచర్స్‌తో అప్రమత్తంగా ఉండండి

*కల్లూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త*

ద్విచక్ర వాహనంపై వచ్చి బంగారు గొలుసులను దొంగిలించే ముఠా మండలంలో సంచరిస్తుందనే సమాచారం మేరకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కల్లూరు ఎస్సై షాకీర్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఆకతాయిలు, చైన్ స్నాచర్స్ బైక్‌లపై వచ్చి ఒంటరిగా ప్రయాణిస్తున్న మహిళలు, వివిధ రకాల ఉద్యోగాలకు వెళుతున్న మహిళలు, పనులకు వెళుతున్న మహిళలను టార్గెట్ చేసి, వారి మెడలపై ఉన్న బంగారాన్ని దొంగతనం చేసే దిశ ప్రయత్నం చేస్తున్నారని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎవరైనా అనుమానస్పదంగా కనిపించినా, మీకు అపరిచితులు అని అనుమానం వచ్చినా వెంటనే పోలీస్‌శాఖ వారికి తెలియపరచాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు.

# ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు సన్నద్ధం కావాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**

**4లక్షల 29వేల పైగా మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనాతో 236 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు**

**కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతుల కల్పన**

**ధాన్యం రవాణాకు అవసరమైన వాహనాలను సిద్ధం చేయాలి**

**సన్నరకాల ధాన్యాన్ని గుర్తించి వాటిని కేటాయించిన రైస్ మిల్లులకు తరలింపు**

**ధాన్యం కొనుగోలు సన్నద్ధతపై సంబంధిత అధికారులతో సమీక్షించిన కలెక్టర్**



**ఖమ్మం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** జిల్లాలో ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024-25 ధాన్యం పంట పక్కా ప్రణాళికతో కొనుగోలు చేసేందుకు అధికారులు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో ధాన్యం కొనుగోలు సన్నద్ధతపై అదనపు కలెక్టర్‌లు డా.పి.శ్రీజ, డి.మధుసూదన్ నాయక్‌లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. వానాకాలం ధాన్యం కొనుగోలుకు సంబంధించి రూపొందించుకున్న ప్రణాళిక అందుబాటులో ఉన్న మౌళిక వసతులు, తదితర అంశాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏ మాసంలో ఎంత ధాన్యం దిగుబడి కొనుగోలు కేంద్రాలకు వస్తుందో మండలాల వారీగా ముందస్తుగానే ప్రణాళిక తయారు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సమర్ధవంతంగా పనిచేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకం యంత్రాలను పరీక్షించాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చే షెడ్యూల్ ప్రకారం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మౌళిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, తూకం యంత్రాలు, టార్పాలిన్ మొదలగు వసతులు ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం దిగుబడి ఆధారంగా అవసరమైన మేర గన్నీ బ్యాగులు అందుబాటులో ఉండాలన్నారు. ధాన్యం కొనుగోలు దగ్గరే ధాన్యం నాణ్యతను కట్టుదిట్టంగా పరిశీలించాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు ఉండడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో మొత్తం 6లక్షల 77వేలకు పైగా మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా ఉందని, ఇందులో 4లక్షల 29వేలకు పైగా మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని వీటి కొనుగోలుకు 236కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అంచనా వేశామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం సన్న రకాల ధాన్యాలను, ధాన్యం కొనుగోలు కేంద్రాల బాధ్యులు, వ్యవసాయ విస్తరణ అధికారితో సమన్వయం చేసుకుంటూ గుర్తించాలని, వీటిని కొనుగోలు చేసిన తర్వాత కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ తెలిపారు. సన్నరకం ధాన్యం కొనుగోలు సమయంలో నాణ్యతను నిశితంగా పరిశీలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. సన్నరకాల ధాన్యం గుర్తింపుకోసం వ్యవసాయ విస్తరణ అధికారులను పెద్ద కొనుగోలు కేంద్రాలకు కేటాయించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించేందుకు వీలుగా అవసరమైన మేర వాహనాలు సన్నద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం రవాణాకు కేటాయించిన వాహనాలు దానికి మాత్రమే వినియోగించాలని కలెక్టర్ తెలిపారు. అక్టోబర్ 1 నాటికి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, ధాన్యం నాణ్యత ప్రమాణాలు, మద్దతు ధర మొదలగు అంశాలను వివరిస్తూ కొనుగోలు కేంద్రాల వద్ద బ్యానర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు ధాన్యం కొనుగోలుకు సంబంధించిన నివేదిక సమర్పించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జికి అవసరమైన శిక్షణ అందజేయాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని నాణ్యమైన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకునిరావాలని, ఈ అంశం రైతులలో విస్తృతంగా వెళ్లాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డీవో ఆర్.సన్యాసయ్య, డిసిఎస్ఓ కె.చందన్‌కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి.శ్రీలత, జిల్లా వ్యవసాయశాఖ అధికారి డి.పుల్లయ్య, జిల్లా రవాణాధికారి వి.వెంకట్‌రమణ, లీగల్ మెట్రాలజీ డిఎల్ఎంఓఐ విజయ్‌కుమార్, డిఎంఓ ఎంఏ అలీం, డిసిఎంఎస్ బిజినెస్ మేనేజర్ కె.సందీప్, డిసిఓ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎండి ఆసిఫ్, అన్వర్, ఎఫ్‌సిఐ మేనేజర్ కెఎన్‌రెడ్డి, అడిషనల్ డిఆర్‌డిఓ మహమ్మద్, నూరుద్దీన్, డిపిఎం బి.దర్గయ్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా రామయ్య కల్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం వైభవంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్ధపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు పొడిచేటి రామభద్రాచార్యులు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## నిత్యాన్నదానం నిమిత్తం విరాళం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి గురువారం హైద్రాబాద్‌లోని (ఉప్పల్) హేమ నగర్‌కు చెందిన గుమ్మలూరి రమణమూర్తి రూ.50వేల విరాళాన్ని సమర్పించారు. శ్రీస్వామి వారి దర్శనార్ధం విచ్చేసిన ఈయన ముందుగా ఈ విరాళాన్ని దేవస్థాన ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు. ఇన్స్‌పెక్టర్ వెంట ప్రధాన అర్చకుడు అమరవాది గోపాలకృష్ణమాచార్యులు, ఎస్పీఎఫ్ కానిస్టేబుల్ రవీంద్రనాధ్‌లు ఉన్నారు.

# వికసిత్ భారత్ సాధించటం కోసం భారతీయ జనతా పార్టీ సభ్యులుగా చేరండి

**ప్రధానమంత్రి నరేంద్రమోడీకి బలాన్ని ఇవ్వండి**

**జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్‌రెడ్డి**




**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** పాలేరు నియోజకవర్గం రూరల్ మండలంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న భారతీయ జనతాపార్టీ జాతీయ నాయకులు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల సహ ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి పాల్గొని అనేక మందికి మొబైల్ ద్వారా అన్‌లైన్ సభ్యత్వాన్ని నమోదు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించిన భారతీయ జనతా పార్టీకి మద్దతుగా నిలబడి ప్రధానమంత్రి నరేంద్రమోడీ కోరుకున్నట్లుగా భారతదేశాన్ని విశ్వగురువుగా నిలిపే దానికోసం మీరంతా నరేంద్రమోడీ చేతులకు బలాన్ని ఇవ్వాలని వారు కోరారు. కాంగ్రెస్ పార్టీ ఒక కుటుంబపార్టీ అని అలాగే బిఆర్ఎస్‌పార్టీ కూడా కుటుంబ పార్టీ అని భారతీయ జనతా పార్టీకి పార్టీ సభ్యులు కార్యకర్తలే బలమని దేవం ఫస్ట్ పార్టీ సెకండ్ సెల్ఫ్‌లాస్ట్ అనే నినాదంతోటి పనిచేస్తున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని తెలంగాణ రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీకి 8 పార్లమెంటు సీట్లు గెలిపించిన తెలంగాణ ప్రజల పక్షాన నిలబడి ప్రధాన ప్రతిపక్షంగా వారి సమస్యలపై పోరాడుతుంది. ఇటీవల సంభవించిన అకాల వరదల వల్ల నష్టపోయిన కుటుంబాలకు అందరికీ ప్రభుత్వం నుంచే వచ్చే ఆర్ధిక సహాయం అందలేదని పూర్తి వివరాలు సేకరించి అందరికీ అందేలా చూడాలని అదే విధంగా ఇల్లు కోల్పోయిన నిరుపేదలందరికీ వెంటనే ఇల్లునిర్మించి ఇవ్వాలని దాని కోసం కేంద్రం ద్వారా మేముపూర్తిగా సహకరిస్తామని రాజకీయాలకు అతీతంగా విపత్కర సమయంలో సహాయం చేయవలసని అవసరంఉందని వరదలు సంభవించిన వెంటనే ప్రధాని నరేంద్రమోడీ హోంశాఖ మంత్రి అమిత్‌షా వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తోటి మాట్లాడారని ప్రజలకు అండగా నిలబడాలని కేంద్రం నుంచి పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని వారు భరోసానివ్వటంవెంటనే జిల్లా యంత్రాంగం తోటి నేరుగా నేను మాట్లాడి వారికి పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్, సిపితో మాట్లాడటం జరిగిందన్నారు. ఖమ్మం జిల్లాలో కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహన్, బొగ్గుగనుల శాఖ మంత్రి రాష్ట్ర శాఖ అధ్యక్షులు కిషన్‌రెడ్డి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ వెంటనే జిల్లా పర్యటన చేసి వారికి భరోసా కల్పించారని ఆ స్థాయిలో ఖమ్మం జిల్లా ప్రజలు గెలిపించినటువంటి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు సరైన సహాయ సహకారాలు అందించలేదని సాగర్ కాలువకు గళ్లు పడి తెగితే వాటిని యుద్ధ ప్రాతిపదికతో పూర్తి నిర్మాణం చేసి రైతులకు నీళ్లు అందించడంలో విఫలమయ్యారని నోటికాడికి వచ్చిన పంటను కాపాడుకోలేని పరిస్థితిలో రైతులు ఉన్నారని వారికి భరోసా కల్పించే దాంట్లో స్థానిక ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని వెంటనే పనులు పూర్తి చేసి నీళ్ల విడుదల చేసి పంటలను కాపాడాలని లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ రైతుల పక్షాన నిలబడిపోరాటం చేస్తుందని సుధాకర్‌రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కోటమర్తి సుదర్శన్, జిల్లా గిరిజన మోర్చా కార్యదర్శి బాణ్యా నాయక్, జిల్లా యువ మోర్చా కార్యదర్శి పృధ్వీ రాథోడ్, జిల్లా నాయకులు దార్లశంకర్ గౌడ్, అంకతి పాపారావులు పాల్గొన్నారు.

# మాదిగల మేలుకొలుపు యాత్రను జయప్రదం చేయండి...



కామేపల్లి, ¯ ప్రభాతవార్త: మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో డాక్టర్ పిడమర్తి రవి నాయకత్వంలో మాదిగలకు 12శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 19 నుంచి చేపట్టిన రాష్ట్ర వ్యాప్త మాదిగల మేలుకొలుపు యాత్రను జయప్రదం చేయాలని మాదిగ జేఏసీ రాష్ట్ర నాయకులు కొడారి ధీరన్, మట్టె గురుమూర్తి కోరారు. శుక్రవారం జరిగిన మాదిగ జేఏసీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సంఘం రాష్ట్ర కన్వీనర్ కొడారి ధీరన్ మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు 12శాతం రిజర్వేషన్ కావాలని డిమాండ్ చేస్తూ డాక్టర్ పిడమర్తి రవి నాయకత్వంలో మాదిగ జేఏసీని ఏర్పాటు చేసి నిరంతరం జాతి హక్కుల కోసం పోరాటం చేస్తున్నామని అన్నారు. భారత అత్యున్నత న్యాయస్థానం ఎస్సీలలో ఉమ్మడి రిజర్వేషన్లను రాష్ట్రాలకు వర్గీకరించుకునే అవకాశం కల్పిస్తూ తీర్పును ఇవ్వడంతో పాతకాలం ఏబీసీడీ వర్గీకరణకు దూరంగా జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని కులాలకు సమన న్యాయం కలిగేలా వర్గీకరణ చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మాదిగ జేఏసీరాష్ట్ర నాయకులు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జ్ మట్టె గురుమూర్తి మాట్లాడుతూ.... 30ఏళ్ళ మాదిగ ఉద్యమం సుప్రీం కోర్టు తీర్పుతో విజయతీరాలకు చేరిందని ఎస్సీలలోని మరే కులానికి అన్యాయం జరగకుండా ప్రభుత్వం కులగణన చేపట్టి ఎవరి కులం జనాభా ఎంత ఉంటే వారికి అంత వాటా వచ్చేలాగా వర్గీకరణ విభజన చేయాలని డిమాండ్ చేశారు. మాదిగ జేఏసీ తలపెట్టిన మాదిగలకు 12శాతం రిజర్వేషన్ డిమాండ్‌ను జిల్లాలను యూనిట్‌గా తీసుకొని రిజర్వేషన్లను వర్గీకరించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో జరుగుతున్న మాదిగల మేలుకొలుపు యాత్రలో జాతి బిడ్డలందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు ఆడెపు ఎల్లయ్య, కోండ్రు ఉపేందర్, భాస్కర్, మనోజ్‌కుమార్, వంశీ, ప్రవీణ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డు లేని వారు రుణ మాఫీ పొందుటకు కుటుంబ సభ్యులను నిర్ధారణ చేసుకోవాలి...



కామేపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: కామేపల్లి మండలం కొమ్మినేపల్లి రైతు వేదికలో రైతు రుణమాఫీ పథకానికి సంబంధించి రేషన్ కార్డు లేని వారికి రుణమాఫీ యాప్ ద్వారా వచ్చిన లిస్టులో ఉన్న రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమంను శుక్రవారం నిర్వహించారు. కామేపల్లి మండలంలో మొత్తం మీద సుమారు 600వరకు రైతులు ఈ రుణమాఫీ యాప్ నందు కుటుంబ సభ్యుల నిర్ధారణ చేసుకోవాల్సి ఉందని తెలిపారు. వారందరూ కూడా ఒరిజనల్ ఆధార్ కార్డులు, జిరాక్స్ ఆధార్ కార్డులతో గ్రామాలలో షెడ్యూల్ ప్రకారం వచ్చి వ్యవసాయ శాఖ వారిని సంప్రదించి దృవీకరణ పత్రం పూర్తి చేసి కుటుంబ సభ్యుల నిర్ధారణ చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి బి.తారాదేవి, వ్యవసాయ విస్తరణాధికారులు పి.వేదిత, జి.ఉష, రైతులు ఎడ్లవల్లి శేషగిరిరావు, తుమ్మల శ్రీను, భూక్యా ప్రసాద్, అంబడిపూడి వెంకటేశ్వర్లు, ధనియాకుల చలమయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబడిపూడి మృతి తీరని లోటు

కామేపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంబడిపూడి రంగయ్య మృతి తీరని లోటని వారి సేవలు మరువలేనివని కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి వెంకటేశ్వర్లు, అంబడిపూడి వెంకటేశ్వర్లు, చల్ల మల్లయ్యలు అన్నారు. రంగయ్య కుటుంబ సభ్యులను శుక్రవారం వారుపరామర్శించి రంగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబడిపూడి సుధాకర్, అంబడిపూడి శ్రీనివాసరావు, దిండిగల శబరినాథ్, నాగండ్ల జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న పిల్లలను పరామర్శించిన ఎమ్మెల్యే జారె

ములకలపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న పిల్లలను అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ శుక్రవారం రాత్రి పరామర్శించారు. మండలంలోని పూసుగూడెం సమీపంలో ఇటీవల స్కూల్ పిల్లలతో వెళ్తున్న ఆటోను కారు ఢీ కొనగా ఒక విద్యార్థి మృతిచెందగా మిగతా వారు తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో పాల్వంచ సాయిసుధ వైద్యశాలలో చికిత్స పొందుతున్న వికెరామవరం గ్రామానికి చెందిన రచ్చ యశ్వంత్‌ని జారె పరామర్శించి ప్రస్తుత పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. పిల్లల ఆరోగ్య విషయంలో ప్రత్యేక చొరవ తీసుకొని మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత వైదు ్యలకు సూచించారు. అదే విధంగా ఏ అవసరం ఉఆన్న తనకు వెంటనే తెలియజేయాలని ప్రభుత్వం కూడా మీకు అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలంటూ పిల్లల తల్లిదండ్రులకు జారె భరోసా కల్పించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి బత్తుల అంజి, సుధాకర్, శనగపాటి రవి, కుంజ రవి తదితర కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం

చర్ల, ప్రభాతవార్త :



చర్ల మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన కాకర్ల ముత్యాలరావుకు చెందిన పూరిళ్ళు గురువారం అర్ధరాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధం అయ్యిందని, బాధితుడు తెలిపారు. ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగిందని, చుట్టుపక్కల వారు వచ్చి మంటలను ఆర్పే లోపు ఇళ్ళంతా కాలిపోయిందని, దీంతో కూలినాలి చేసుకుని ముగ్గురు పిల్లలను చదివించుకుంటున్న కుటుంబ యజమానికి ఇలా జరగడంతో కుటుంబసభ్యులు, బంధువులు ఆందోళన వ్యక్తం చేశారు.

## మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు ప్రారంభం



చర్ల ప్రభాతవార్త: జడ్పీహెచ్ఎస్ సత్యనారాయణపురం పాఠశాలలో చర్ల మండల స్థాయి ఎస్‌జిఎఫ్ పాఠశాలల క్రీడలు శుక్రవారం ప్రారంభమైయ్యాయి. మొదటి రోజు బాలికలకు నిర్వహించారు. సుమారు 250 మంది బాలికలు పాల్గొన్నారు. రెండో రోజు బాలులకు నిర్వహించనున్నారు. ఈ క్రీడలకు ముఖ్యఅతిథులుగా సీఆర్పిఎఫ్ సెకండ్ ఇన్ కమాండెడ్ సంతోష్ సోహన్ సింగ్, ఎంఈఓ సున్నం సమ్మయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి, ఎంఎన్‌ఓపివి రమణ, అసిస్టెంట్ స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకటనారాయణ, క్రీడల ఆర్గనైజింగ్ సెక్రెటరీ కే.శ్రీను, పీడీలు క్రీడలను ప్రారంభించారు. ఈ క్రీడలకు సీఆర్పిఎఫ్ సెకండ్ ఇన్ కమాండెడ్, క్రీడా ప్రాగంణంలో టెంట్లు, కుర్చీలు, ఫ్లాగ్స్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ విద్యా ఉపాధ్యాయులు డి.హేమ, పిఈటీ ఎన్.బాబురావు, పీఈటీ రాజు, పీఈ టీస్ రవికుమార్, శంకరమ్మ, కన్నారావు సీనియర్ కబడ్డీ క్రీడాకారులు, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. ఇక్కడ ప్రతిభ చూపిన క్రీడాకారులను ఎంపిక చేసి ఈనెల 23, 24 తేదీలలో ఏహెచ్ఎస్ ఆర్లగూడెం పాఠశాలలో జరుగు జోనల్ స్థాయి క్రీడలలో పాల్గొంటారు.

## ముగిసిన మండల స్థాయి క్రీడాపోటీలు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త : మండల స్థాయి క్రీడా పోటీలు ఈ నెల 19,20 తేదీలు అనగా గురు, శుక్ర రెండు వారాలు విజయవంతంగా జరిగి ముగిసాయి. సీనియర్ కబడ్డీ విభాగంలో మొదటి బహుమతిని ఎంజెపీటీబీసీ భద్రాచలం కాగా ద్వితీయ బహుమతి ప్రగతి స్కూల్ సారపాక కైవసం చేసుకుంది. అదేవిధంగా సీనియర్ ఖోఖో విభాగంలో మొదటి బహుమతి ఎంజెపీటీబీసీ భద్రాచలం కాగా రెండవ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నకిరిపేట కైవసం చేసుకుంది. సీనియర్ వాలీబాల్ విభాగంలో మొదటి బహుమతి ఏహెచ్ఎస్ ఉప్పుసాక కాగా రెండవ బహుమతి జడ్పీహెచ్ఎస్ మొరంపల్లి బంజర కైవసం చేసుకుంది. అదేవిధంగా జూనియర్ విభాగంలో కబడ్డీ క్రీడలో మొదటి బహుమతి జీహెచ్ఎస్ బూర్గంపహాడ్ కాగా రెండో బహుమతి జడ్పీహెచ్ఎస్ సారపాక కైవసం చేసుకుంది. అథ్లెటిక్స్,100 మీటర్ల పరుగు పందెం, లాంగ్‌జంప్, షాట్‌ఫుట్ అంవాల్లో ఎంజెబీటీబీసీ భద్రాచలం, ఏహెచ్ఎస్ ఉప్పుసాక, ప్రగతి స్కూల్, జడ్పీహెచ్ఎస్ నకిరిపేట, జీహెచ్ఎస్ బూర్గంపహాడ్ క్రీడాకారులు తమ ప్రతిభను చూపారు. మండల స్థాయి క్రీడలు ఇంత దిగ్విజయంగా నిర్వహించడంలో సహకరించిన వ్యాయామ ఉపాధ్యాయులకు, విజేతలైన క్రీడాకారులకు ధన్యవాదములు అభినందనలు తెలియజేసినట్లు బూర్గంపహాడ్ మండల స్థాయి క్రీడలకు కన్వీనర్ రవిలాదేవి తెలియజేశారు. క్రీడలు ముగింపు సందర్భంగా జరిగిన అభినందన సభలో మండల స్థాయి క్రీడల ఆర్గనైజర్ పీ.విద్యాసాగర్‌తో పాటు వ్యాయామ ఉపాధ్యాయులైన యనమదల వేణుగోపాల్, భైటీ బాబురావు, బీ.కృష్ణ, ఎం.రాము, ఈశ్వర్, పూర్ణచంద్రరావు, మల్లికార్జున్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి -బీజేపీ జిల్లా అధ్యక్షుడు రంగా కిరణ్



చర్ల, ప్రభాతవార్త : బీజేపీ పార్టీని బూత్ స్థాయిలో బలోపేతం చేసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రంగా కిరణ్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆ పార్టీ మంల కన్వీనర్ నల్లూరి ఉదయ్‌భాస్కర్ అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ... ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వాలు కలిగిన అతిపెద్ద పార్టీ బీజేపీ అని, బూత్ స్థాయిలో అత్యధిక సభ్యత్వాలు నమోదు చేసి మన రికార్డును మనమే అధిగమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వ నమోదు జిల్లా కన్వీనర్ కొండిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యుడు కుంజా ధర్మారావు, అసెంబ్లీ కన్వీనర్, త్రినాధరావు, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు బిట్రకుంట క్రాంతికుమార్, జిల్లా అధ్యక్షుడు బిజ్జం శ్రీనివాస్‌రెడ్డి, మండల కో.కన్వీనర్‌లు ఎడవెల్లి శేషగిరిరావు, ఉడతా రమేష్, తుమ్మల వేణు, ఆలేం శివ, ఆలేం సమ్మయ్య, చుక్క శివ, పినపాక మండల అధ్యక్షుడు శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## బెటాలియన్ ఆధ్వర్యంలో మొక్కల పెంపకం

చర్ల, ప్రభాతవార్త : సీఆర్‌పీఎఫ్ 151 బెటాలియన్ కలివేరు క్యాంపు ఆధ్వర్యంలో శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఏక్ పేడ్ మాకేనామ్ ప్రచారంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఆర్‌పీఎఫ్ కమాండెంట్ రాజీవ్‌కుమార్ మాట్లాడుతూ... మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన బీజాపూర్ కలివేరులో సీఆర్‌పీఎఫ్ ప్రధాన కేంద్రాలు ఉన్నాయని, చెలిమెల తిప్పాపురం తోంగూడ చింతవాగులో 151 బెటాలియన్ క్యాంపులు ఉన్నాయని, ఆయా క్యాంపు ద్వారా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో యాంటీ నక్సల్స్ ఆపరేషన్‌లో మొహరించిన సైనికులు ఈ ప్రచారాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు. ఆయా క్యాంపుల్లో మొక్కలు పెంచడం జరుగుతుందని అన్నారు. కలివేరు ప్రధాన కార్యాలయంలో మొక్కలు నాటే కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ డిప్యూటీ కమాండెంట్ రంజన్‌ప్రకాష్, డా.నీరజ్‌పాండే, సుభేధార్, మేజర్ అశోక్‌చౌదరి, సిబ్బంది పాల్గొన్నారు. వేప, జామ, మామిడి మొక్కలను నాటామని, 151 బెటాలియన్ ఆధ్వర్యంలో ఐదు వేల మొక్కలు నాటాలని నిర్ణయించామని ఇప్పటికి వరకు 3500ల మొక్కలను నాటామని, వాటిని జవాన్‌లు సంరక్షిస్తారని కమాండెంట్ తెలిపారు.

